శ్రీ ధన్వంతరయే నమః

# కక్షపుట తంత్రము

(సిద్ధ నాగార్జునాచార్య విరచితము)

☆

ఆంధ్రానువాదం

వైద్యవల్లభ రాజా వెంకటాచలపతి ప్రసాదచైనులు

ప్రధానోపాధ్యాయులు

శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల, విజయవాడ.

☆

ప్రకాశకులు

ఇండియన్ మెడిసన్ హౌస్,

విజయవాడ-2.

Rs. [redacted]

ప్రథమ ముద్రణ 1000 ప్రతులు
1958

'ఇండియన్ మెడిసన్'
పత్రికనుండి పునర్ముద్రితము.

Rs. [redacted]

# కక్షపుట తంత్రోపోద్ఘాతము

ఈ తంత్రములో 189 శ్లోకములు మాత్రము లభ్యమైనవి. దీని వెనువెంట రసశాస్త్ర పరిభాష సూచనగా 18 శ్లోకములు మాత్రము చెప్పబడెను. ఈ తంత్రకర్త సిద్ధ నాగార్జునుడని సర్వజనవిదితము. మరియు; నాగార్జుని శిష్యవర్గములో 50 వ శిష్యుడు "నాగబుద్ధి" యనువాడొకడు గలడనియు అతడు దరిద్రుడగుటచే వానియందు గల దయచేత నాగార్జును డతనికి యీ కక్షపుటతంత్రము నుపదేశించె ననియు 56 వ శ్లోకము జెప్పుచున్నది. మరియు నాగార్జునునికి, సర్వసత్వ మహాబోధి - శూరసేనుడు - రత్నఘోషుడు - ప్రభాకరుడు మొదలగు శిష్యు లనేకు లుండిరనియు వారిలో ముఖ్యుడు రత్నఘోషు డనియు 60 వ శ్లోకము చెప్పుచున్నది. నాగార్జునునికి పూర్వులు "నాగబుద్ధి" "శుక్లముని" "వీరాక్షసారవుడు" అనువారు గలరని క్రమముగా 8, 23, 153 వ శ్లోకములు చెప్పుచున్నవి

నాగార్జునుని కాలము :- ఇతను 12 వత్సరములు శ్రీశైలమున రసవిద్య కొరకు బహుకష్టముల ననుభవించెనని 65 వ శ్లోకమునను; శాలివాహానుని సహాయముచే చివరకు రససిద్ధి నందెనని 76 వ శ్లోకము ను వక్కాణింపబడెను. దీనినిబట్టి చూతము :- శాలివాహానుడు రణించి నేటికి 1879 వత్సరము లాయెను. ఇతనితో యుద్ధముచేసిన కమాదిత్యుడు మరణించి నేటికి 2013 వత్సరము లాయెను. దీనిని ట్టి శాలివాహానుడు విక్రమాదిత్యుని మరణానంతరము 134 వత్సర ములు రాజ్యమేలి మరణించెనని గోచరించుచున్నది. ఇట్టి శాలివాహా ని రాజ్యకాలములో మన నాగార్జునుడు రససిద్ధి నందినట్లు 76 వ కము చాటుచున్నది గదా! గనుక నాగార్జునుడు నేటికి షుమారు 2 వేల వత్సరములకు పూర్వుడని తేటబడుచున్నది.

ఇతడు బౌద్ధమతస్థుడు. ఇతడు ఆంధ్రదేశమున కొండ
పైని నివాసమేర్పరచుకొనెను. ఆ కొండకు నాగార్జునకొండ
పేరు ప్రసిద్ధము. ప్రస్తుత మా కొండనానుకొని యొక ప్రాజెక్టు
రగుచున్నది. దానికి నాగార్జున ప్రాజెక్టు అనుపేరున వాడుకనా
ఆ కొండను ప్రాజెక్టుకొరకు త్రవ్వుచుండగా రసశాలలు సంబంధ
కర్మాగారపు గుర్తులు యనేకములు కానవచ్చుచున్నవి. ఈ గు
నాగార్జునుని మహిమను వేనోళ్ళ చాటుచున్నవి.

మరియు; ఈ కక్షపుటతంత్రము పురాతనమైనదగుట
యందు లేఖక ప్రమాదములు బహుగానున్నవి. ఇందు దేశీ
ములు సంస్కృతభాషలోనికి అచటచట జొప్పింపబడినవి. ఉ॥ "భ
ఈ పదము హిందీభాషలో భక్ష్యము అనెడి అర్థములో వాడబడి
ఇదే అర్థములో 137 వ శ్లోకములో (సంస్కృతభాషలో) వాడబడి
ఇట్లు దేశీయభాషాపదములను సంస్కృతములో వాడుట అప్ర
మనబడును. మరియు; రసేంద్ర మంగళములో జెప్పినతీరున శ్లో
ఆద్యక్షరములను మాత్రము జెప్పి తలచిన విషయములను
రహస్యముగా జెప్పెను ఉ॥ "గసిరకసితు" "రరితురదత" ఈ
లగు 5 యోగములు 25 వ శ్లోకమున జెప్పబడెను. ఇట్టి క్లిష్టాంశ
లనేకములుండుటచే సుధీవరులకు సుబోధమగుటకుగాను దీనికి
వెనువెంట సూచింపబడిన రసశాస్త్ర పరిభాషకును శశిప్రభ య
యాంధ్రటీకను యథామతి రచించితిమి. ఇయ్యది వేసవి వెన్నె
చిత్తాహ్లాదక మగునని యెంచి దీనికీ పేరిడితిమి. 28వ శ్లోకము
దివ్యౌషధులు స్మరింపబడినవి గాన వాటి పరిచయమునకై రస
చూడామణి నుండి వాని లక్షణములను గ్రహించి సమూలము
యీ శశిప్రభ యనెడి టీకయందు వ్రాసితిమి. గుణైకగ్రాహుల
ధికము వ్రాయ పనిలేదు.

ఇట్లు శశిప్రభ టీకాకర్త,

రాజ్ఞీ (రాణీ) వెంకటాచలపతి ప్రసాద మహాగ్ని చిద్

# విషయసూచిక


మంగళాచరణం 1
సహస్రవేధ విధి 1
శతవేధవిధి (నాగబుద్ధికృతము) 2
శతవేధవిధి 3
ప్రకారాంతరవేధవిధి 3
శబ్దవేధవిధి 4
స్వర్ణకరణవిధి (కంచుపైనివేధ) 5
మాక్షికముతో తారార్కవేధ 5
హేమ-తారబీజవిధి (వింశతివేధి) 6
అశీతివేధవిధి 5
అశీతివేధవిధి (ప్రకారాంతరం) 6
రజత విధానము 7
వేధవిధి 8
స్వర్ణవిధి 8
తారశోధనవిధి 8
తారశోధనవిధి (ప్రకారాంతరము) 9
తారశోధనకు యోగపంచకము 9
పైయోగములతో తారశోధనక్రమము 10
తారార్కశోధనము 10
జారణబిడము 10
జారణబిడము (ప్రకారాంతరము) 11
ద్రావణ-జారణ-రంజనక్రియలు 11
సర్వధాతు జారణబిడము 12
రసశోధనము 12
చారణవిధి 12
చారణవిధి (ద్వితీయ ప్రకారం) 13
చారణవిధి (తృతీయ ప్రకారం) 13
చారణవిధి (చతుర్థ ప్రకారం 13
చారణవిధి (పంచమ ప్రకారం) 14
చారణవిధి (షష్ట ప్రకారం) 14
సముఖ చారణవిధి 14
నియామనవర్గము 15
క్రామణవిధి 15
హేమాకృష్టి 15
జోడివిధి 16
జోడిసంస్కారము 16
రససిద్ధి సాధనము 16
తారాకృష్టివిధి 17
తారహేమ - రంజనము 17
అభ్రక - అయస్కాంతము - సత్వపాతనం 17
రసాయనక్రామణాది సామాన్య విధులు 18
వేధానంతర కర్తవ్యము 19
రసవిద్యా రక్షణవిధి 19
గ్రంథ పారంపర్యము 19
కథోపోద్ఘాతము 20
వాసిష్టమాండవ్య రసవిద్యా 25
కర్తరీ రసబంధము 30
అభయారసాయనం 33
గోలబంధనము 35
గోలబంధ రససేవాఫలము 37
సూతకాలాంతక బంధము 38
ఖేచరబంధ యోగ్యత 43
అష్టరత్నములు 44
రత్నరాగ జారణము 44
ఖేచరబంధ రససేవాక్రమము - దానిఫలము 46
రసశాస్త్ర పరిభాషా 49

| | |
|---|---|
| రసేంద్రచూడామణి యందలి సమస్తవల్లీ విన్యాసములు | 53 |
| సోమవల్లి | 54 |
| సోమవృక్షము | 54 |
| సోమకళా | 54 |
| స్థలపద్మిని | 55 |
| గోనసాకారము | 55 |
| ఉచ్చట | 56 |
| ఈశ్వరి | 56 |
| భూతకేశి | 56 |
| కృష్ణలత | 56 |
| లశునవల్లి | 57 |
| సురతి - (అంశుమతి) | 57 |
| వారాహి | 57 |
| సప్తపత్రి | 57 |
| నాగిని | 58 |
| సర్పిణి | 58 |
| ఛత్రిణి | 58 |
| గోశృంగి | 58 |
| జ్యోతిర్లత | 59 |
| రక్తవల్లి | 59 |
| పద్మవల్లి - (పత్రవల్లి) | 59 |
| కాకిని | 59 |
| చండాలిని | 59 |
| తామ్రవల్లికా | 60 |
| పీతవల్లికా | 60 |
| విజయా | 60 |
| మహౌషధి | 60 |
| దేవదాలి | 61 |
| సపసితగంధినీ | 61 |
| రక్తాంగ | 61 |
| లంబినీ | 61 |
| భూతుంబినీ - (భూతుంబికా) | 62 |
| గంధకర్వ - (గాంధర్వ) | 62 |
| వ్యాఘ్రమహా | 62 |
| మార్కండీ | 62 |
| గోమారి | 63 |
| త్రికారి | 63 |
| కరసీవల్లికా | 63 |
| త్రిదండి | 63 |
| భృంగవల్లీ | 64 |
| చమరిక | 64 |
| కరవీరలత | 64 |
| వజ్రవల్లీ | 64 |
| చీరవల్లీ | 65 |
| రోహిణి | 65 |
| బిల్వినీ | 65 |
| భూతమోచనీ | 66 |
| కరీరి | 66 |
| అక్షరా, అపర్ణా | 66 |
| కుటజవల్లీ | 67 |
| మూలకంద | 67 |
| పారిజాతాబ్జికా | 68 |
| మునివల్లీ | 68 |
| నింబుకీలతా | 68 |
| తిలకందా | 68 |
| అతసీవల్లికా | 69 |
| బోధిలతా | 69 |
| మద్యగంధా | 69 |
| కూర్మలతా | 70 |
| మాధవీ | 70 |
| విశాలా | 70 |
| మహానాగి | 70 |
| మందారకలతికా | 71 |
| ఉదుంబరలతా | 71 |
| చిత్రవల్లీ | 71 |

# కక్షపుటతంత్రము

## మంగళాచరణం

శ్లో॥ ప్రణిపత్య సర్వవృద్ధాన్ సకలదోష నిర్ముక్తాన్ సిద్ధాన్ ।
వక్ష్యే సర్వహితార్థం కక్షపుటం సర్వసిద్ధికరం 1

1. టీక:- వృద్ధులైనట్టిన్ని దోషశూన్యులైనట్టిన్ని సర్వసిద్ధులను నమస్కరించి సర్వజనహితముకొరకు సర్వసిద్ధులకు సాధకమైన కక్షపుటము అనెడి గ్రంధమును జెప్పుచున్నాను.

## సహస్రవేధవిధి

శ్లో॥ గంధక దరదశిలాద్యైః కాంక్షీ కాసీసతాప్య గైరికం ।
సంస్థాప్య మధ్యకోష్ఠే వ్యోమం సిత హేమ చీర్ణరసయుక్తాన్ ॥ 2
సూతసమాన్ స్త్రీ స్తన్యేశుద్ధాన్ తాన్ యోజయేత్పూర్వం ।
తేనతు పక్వంతారం భవతి తదర్ధేన వర కనకం ॥ 3

శుల్బమపిపక్వమేభిః హేమసమం వాహయేత్తదుత్కర్షం ।
తారసమేన తుపుటితం భవతి తదర్ధేన కళ్యాణం ॥ 5

శృంగిటంకణ గుంజాభిర్మాషావేపంతు కారయేత్సతతం ।
కాసీససింధుతువరికరక్తమృదావలి స్తవర్ణపుటీ ॥ [illegible]
తచ్ఛుల్బమేవనాన్యత్ హేమాదష్టగుణం పూర్వముద్దిష్టం ।
రక్తగణేషుచ రాగాః తైరేవచ కారయేద్బీజం ॥ 6
తావద్యావత్సకలం రక్తోత్పలం భవత్యర్క కిరణాభం ।
తద్బీజజీర్ణమాత్రాత్ భవతి రసేంద్రో దళశతవేధీ ॥ 7

2. టీక:- గంధకము, ఇంగిలీకము, మనశ్శిల, తాలకము, పటిక, అన్నభేది, మాక్షికము, గైరికము వీటిని రస శాలయొక్క మధ్య

కోష్టమందు అనగా ముష్యగదిలో జాగ్రత్తచేయవలెను. అభ్రసత్వము, వెండి, బంగారము అనువాటిని తిని జీర్ణించుకొనిన పాదరసమునుగూడ పైగదిలో భద్రపరుపవలెను. (3) పిదప ఆ పాదరసముకు సమభాగములుగా పైజెప్పిన గంధకాదులను గ్రహించి వాటిని చనుబాలతో శుద్ధిజేసి ముందుగా జాగ్రత్త చేసుకొనవలెను. ఇట్లు సంగ్రహించిన వస్తుసమూహముతో పక్వమైన వెండి సగము బంగారుగా మారును. (4) రాగినిగూడ పై ద్రవ్యసమూహముతో పక్వముజేసి దానిని పైజెప్పిన బంగారమందు వాసనుజేయుచూ జీర్ణింపజేసినచో ఆ బంగారమునకు వన్నె పెరుగును. పిదప వెండిని సమభాగముగా కలిపి పుటంపెట్టినచో అది సగము బంగారముగా మారును. (5) శృంగియనెడిచేప, వెలియారము, గురివెందగింజలు, పీటికల్కమును మూసకు లేపముజేయవలెను. పిదప అన్నభేది, సైంధవలవణము, తువరిమన్ను ( పటిక ) యెఱ్రమన్ను పీటికల్కముతో లేపముచేయవలెను. అట్టి మూసలో పైనతయారుచేసిన బంగారును బెట్టి పుటమిడినచో బంగారుకు వన్నె పెరుగును. ఇట్లుచేయుటకు వర్ణపుటియని పేరు. (6) ఈ కృత్యమందు పైన జెప్పినరాగికి యెనిమిదవవంతు బంగారును జేర్చి రక్తగణముతో రంజింపజేసినచో అది బీజమగును. (7) ఆబీజమును రక్తగణముతో పూర్తిగా రంగువచ్చునట్లు అనగా లేత సూర్యకిరణమువలెను యెఱ్ర కలువ వలెను యెఱ్రని రంగువచ్చునట్లు రంజన సంస్కారమును జేసి దానితో పాదరసమునకు చారణ - జారణ సంస్కారములను జేసినచో అట్టి పారదము సహస్రవేధియగును.

## శతవేధవిధి (నాగబుద్ధికృతము)

శ్లో॥ కాంతాభ్రసార కుంజర కనకారుణైః శృంగకల్కాః శుద్ధాః ।
సహవేద్యాస్సారణ విధినా శతవేధీ నాగబుద్ధికృతః ॥ 3

8. టీక:- కాంతము, అభ్రకసత్వము, కుంజరము అనగానాగము బంగారము, రాగి, వీటితోగూడిన శృంగము అనగా ప్రధానద్రవ్యము

అనగా పాదరసము, కలలు అనగా ఆ ప్రధానద్రవ్యమగు రసమునకు అంగములుగానున్న మహారస, ఉపరస, సాధారణ రసములు అనువాటిని శుద్ధిచేసుకొని పిదప సారణ సంస్కారవిధిగా సంస్కరింపబడిన నః అనగా ఆశ్రృంగ పదవాచ్యమగు పాదరసము శతవేధి యగును. ఇట్లు నాగబుద్ధియనెడి సిద్ధునిచే జేయబడెను.

## శతవేధవిధి

శ్లో॥ చుంబకరసకఖజారుణ కాంచన తీక్ష్ణేన ఘోషపరివృద్ధ్యా ।
కింశుకరస పరిభావితమాక్షిక వాపాత్తు జాయతే బీజం ॥ 9

శ్లో॥ హేమేందు కాంతగైరిక మేకైకం షట్ ద్వయంచ మూషాస్థః ।
పంచపటు ఖల్వే సమరసంధ్మానాదవస్థి తైకం శతవేధి ॥ 10

9. టీక :- చుంబకకాంతము, రసకము (కఫరి) అభ్రభసత్వము, రాగి, బంగారము, ఉక్కు, కంచు వీటిని (పరివృద్ధ్యా అనుచోట పరివర్త్యాఅని చెప్పవలెను) కరిగించి దానియందు మోదుగపుష్ప రసముతో (నూనుసార్లు) భావన చేయబడిన మాక్షికమును వాపనము చేయుటచే బీజముతయారగును (10) పిదప బంగారము, వెండి, కాంతము, గైరికము అనువాటిని ప్రత్యేకము ఆరేసి భాగములున్న (పైజెప్పిన బీజము) రెండుభాగములున్న మొత్తము అయిదువస్తువులను; వీటికి సమము పాదరసమునుజేర్చి ఖల్వమందు బాగుగానూరి మూసలోబెట్టి యూదినచో అంతయుఏకమై ఖోటముగా నగును. అదిశతవేధిగా నుండును.

## ప్రకారాంతరవేధవిధి

శ్లో॥ స్యాద్ద్వావరజం; ధాతుసమం మర్దనం బీజపూరరసైః ।
విషతైలధూర్తసింధు షోడశ కమలేందు వేధకరాః ॥ 11

11. టీక :- వరజముగూడ పైప్రకారము శతవేధియగును. వరమనగా శ్రేష్ఠమైనది. ప్రకరణవశముచే ధాతువని అర్థము చెప్ప

నగలెను. అప్పుడు వర అనగా శ్రేష్ఠధాతువు అనగా బంగారము. దాని వలన 'జ' అనగా పుట్టినది. అనగా పై ప్రకారము బంగారుతో చేయబడిన ఖోటము అని తాత్పర్యము. దానినిచేయు విధానము :- ధాతుసమం అనగా పైజెప్పిన వరధాతువుతో సమముగా ( బీజమునుబెట్టి అనుమాట అధ్యాహారము ) మాదీఫలరసము, విషముష్టితైలము, ఉమ్మెత్త విత్తులు, సైంధవ లవణము, వీటితో మర్దించి (తరువాత చేయతగినపని అనగా మూసలోపెట్టి యూదుట మొదలగునది చేసి తయారుచేయబడిన ఖోటము వేధచేయును అను వాక్యము అధ్యాహారము.) ఇట్లె షోడశ అనగా 16 వన్నెలుగల ధాతువు అనగా బంగారము, రాగి, వెండి, వీటితోపై ప్రకారము చేయబడిన ఖోటములుగూడ వేధను చేయునవిగా నుండును.

## ప్రకారాంతర వేధవిధి

శ్లో॥ హరివర్గాహిత సత్వాః చపలసమాః స్థాపయేచ్ఛిలాభాండే ।
మాస చతుష్టయమెతత్ పటుధాన్యే సర్వవేధకరః ॥ 12

12. టీక :- హరి అనగా సర్పము అనగా నాగము, హరివర్గము అనగా నాగవర్గము అనగా అనంత, వాసుకి, తక్షక, కర్కోటక, శంఖ, కులిశ, పద్మ, మహాపద్మ, అనెడి అష్టనాగ వర్గము వీటినుండి అనగా కఫరి, ముద్దారశింగు మొదలగు వాటినుండి సత్వములను దీసి వాటిని చపలముతో సమముగా జేర్చి సైంధవలవణము, ధాన్యామ్లము వీటితోగూడిన రాతి భాండమందు (రాతిచిప్పయందు) ఉంచి నాల్గు మాసములు భూమిలో పాతినయెడల పిదప అందు తయారైన హరివర్గ సత్వము సర్వధాతువులను వేధించును.

## శబ్దవేధవిధి

శ్లో॥ కనకసమేన సమం వాకుర్యాద్వా పంచమాక్షికే పశ్చాత్ ।
ఆద్యేలాంబుజలేపాత్ సంపాదితరసః స్యాచ్ఛబ్దవేధకరః ॥ 13

13. టీక :- బంగారముతో సమముగా (పాదరసమును) ఉంచి జీర్ణింపజేసి, దానిని మాక్షికమందు సమభాగముగా వాపనము చేయవలెను. పిదప ఆద్య = ఆద్యభూతము, ఆకాశము=అభ్రకము, ఇలా = భూమి, గంధకము. అంబుజ= కమలము = రాగి వీటి లేపముతో (సంకలితా బంధనవిధిగా) సంపాదింప బడిన అనగా సాధింపబడిన పాదరసము శబ్దవేధ చేయును.

## స్వర్ణ కరణ విధి (కంచుపైని వేధ)

శ్లో॥ పరివర్తిత రసకవరం కనకయుతంధామయేద్బహుళః ।
తారారిష్టక లేపనమిష్ట రజస్తారకూటంవా ॥ 14

14. టీక :- కఫరిని కరిగించి అందు బంగారును జేర్చి యూదవలెను. ఇట్లు శతవారము చేయవలెను. పిదప వెండి ఘూటు సారా వీటికల్కముతో లేపముజేయబడిన తారకూటమును అనగా కంచును ఇష్టరజస్సు అనగా పైజెప్పిన కఫరితో సాధింపబడిన బంగారు చూర్ణము వేధించును.

## మాక్షికముతో తారార్క వేధ

శ్లో॥ మాక్షీకధాతు సత్వంచారిత మాత్రేణ సార కుంభసమః ।
చంద్రార్క పత్రసేపాత్ ద్రవతిహి (విధ్యతి) గరుడంశతాంశేన ॥ 15

15. టీక :- స్వర్ణమాక్షిక సత్వమును పాదరస మందు చారణచేసినతోడనే సారకుంభముతో తుల్యమగును. దానికి అనగా అట్లు సిద్ధమైన ద్రవ్యము గరుడమనబడును. దానికి నూరు రెట్లుగా నున్న చంద్రార్క పత్రమునకు దానిని వేపముజేసినచో ద్రవించి శతాంశ లేపవేధను జేయును. సారకుంభ=ఇనుపఘటము = ఇనుము. చంద్రార్క = 16 వంతులు వెండి + 12 వంతులు రాగి, వీటిని కలిపి కరిగించి చేసిన రేకులు చంద్రార్క పత్రము లనబడును.

## హేమ - తారబీజవిధి (వింశతివేధి)

శ్లో॥ వంగాభ్రకేనసిద్ధం రవిదిన సంఖ్యాత కనక తారంవా ।
భవతి హి వింశతివేధీ బీజం తత్తారతే పీస ॥ 16

16. టీక :- వంగము అనగా సత్తు లేక తగరము, అభ్రక సత్వము, వీటితో సాధింపబడిన పారదము క్రమముగా 12, 15 భాగము గల బంగారము, వెండి అనువాటితో కలసి బీజమగును. అయ్యది వెండిపైని వింశతివేధ జేయును. అనగా 20 రెట్లు వెండిని వేధించును. (ఇట్లే రాగిని వేధించి వెండిని జేయును.)

## అశీతి వేధవిధి

శ్లో॥ దశగగనాంబుజయుక్తం తారద్విగుణేన సారితసూ్నతః ।
వింశతి మెనాతిశయకృత్ధ్మాత్రై రేకా శీతికోవేధః ॥ 17

17. టీక :- 10 పాళ్లు అభ్రసత్వము, 1 పాలు రాగి కలిపి దానిని రసముకు జారణజేసి రసద్విగుణమగు వెండిలో ఆ రసమును సారణచేయవలెను. దానిని 20 సార్లుధ్మానముచేసిన-చో (కొలిమిలో బెట్టి కాచ, టంకణాది శోధన ద్రవ్యములను వాపనము జేయుచూ యూదిన-చో) తయారైన ద్రవ్యము 80 రెట్లు వేధజేయును.

## అశీతి వేధవిధి (ప్రకారాంతరం)

శ్లో॥ దశ గగనోరగయుక్తో హెమ్నిద్విగుణేన చారయేత్సూతం ।
వింశతిమేనతు గరుడంతారాశ్వశీతికవిద్ధం ॥ 18

18. టీక :- 10 భాగములు అభ్రసత్వము, 1 భాగముసీసము, కలిపి రసముకు జారణజేసి దానికి ద్విగుణమగు బంగారమందు దానిని సారణజేసి దానికి 20వ వంతు మాక్షిక సత్వమును జారణజేసి తయారుజేసిన ద్రవ్యము. వెండి, రాగి, వీటిని 80 రెట్లు వేధజేయును.

## అశీతి వేధవిధి (ప్రకారాంతరము)

శ్లో॥ అయుతారజిహ్వా రజతాష్టీనాం భాగాన్ యుగ పంచషట్ సప్త ।
ఏకీకృత్య సమేతే విధ్యతి వేధేద్విపక్షేణ ॥ 19

19. టీక :- రాగి, ఇత్తడి, సత్తు, వెండి వీటిని అష్టి అనగా 16 తో తుల్యభాగములుగా గ్రహించి వాటిని తిరుగా క్రమముగా 2, 5, 6, 7 సంఖ్యలతో గుణింపగా వచ్చెడి సంఖ్యలతో తుల్యములగు భాగములనుగా గ్రహించవలెను. అనగా రాగి మొదలగు నాల్గింటిని క్రమముగా 32, 80, 96, 112 భాగములుగా గ్రహించవలెను అని భావము. పిదప వాటిని మొత్తము చేసి కరిగించి (రసమునకు జారణ చేయవలెను.) అట్లు చేసిన ఆ ద్రవ్యము పైశ్లోకమున జెప్పిన వెండి, రాగి, అనువానిని వేధించును. వేధ అయిన పిదప మాసం రోజులు భూమిలో పాతిపెట్టవలెను. (వేధోద్ఘాటనము కొరకు)

## రజతవిధానము

శ్లో॥ సమకుటిలాంబుజ చీర్ణైవాపయేత్త్రిపువేష్టితం కనకం ।
సూతంద్వాదశ కుటిలాబ్జవేధాత్ పంచమ వేధేన భవతిశశీ ॥ 20

20. టీక :- తగరము, రాగి, వీటిని సమ భాగములుగా జారణ జేయబడిన రసమందు తగరముతో గూడిన కనకము అనగా వెండి (ఇచట కనకమనగా ప్రకరణానుసారముగా వెండిని గ్రహింపవలెను.) వీటిని వాపనముజేసి సిద్ధము చేయబడిన ద్రవ్యము, 2, 10 భాగములుగానున్న తగరము, రాగి అను వాటిని అనగా 2 భా. తగరము, 10 భా. రాగి వీటిని కలిపి కరిగించి దానియందు వేధచేయవలెను. ఇట్లు 5 సార్లు వేధచేయగా అది వెండియగును.

## వేధవిధి

శ్లో॥ ఆకాశేననదోషైః చపలాసిత సమతాం సారితసూతః ।
షోడశ మేనను విధ్యతి రసేంద్రః ప్రతిసారణాయుక్తః ॥ 21

21. టీక :- ఆకాశమనగా అభ్రకము దానిలో దోషము లేని అనగా అభ్రకజీర్ణము కాలేదనెడి దోషము లేని పాదరసమునందు కృష్ణచపలము, వెండి అను వాటిని సమముగా కరిగించి సారణ చేయవలెను. ఇట్లు 16 సార్లు చేసిన పిదప ప్రతిసారణ చేయవలెను. అట్టి రసము వేధించును. సారణ యనగా భూమిలో పాతిన మూసలో సారణ తైలముతో గూడిన రసమందు ధాతువులను కరిగించిపోయుట. ప్రతి సారణ యనగా రసమును, ధాతువును వేరువేరుగా కరిగించి కలుపుట.

## స్వర్ణవిధి

శ్లో॥ పాటలిజకరివరకముపైః కరధౌతం శోధయేత్త్రివారాన్ ।
శశిలేఖిత మవలేపాత్ ప్రవరంచామీకరంభవతి ॥ 22

22. టీక :- మొక్కపు క్షారము, సీసము, రాగి, వీటితో బంగారును 3 సార్లు శోధనజేయవలెను. పిదప వెండితో గూడిన దానికి అనగా ప్రకరణానుసారముగా రాగికి వేపము చేసినచో బంగారమగును. ఇచట పై ప్రకారము శుద్ధిచేసిన బంగారును రసమందు జారణచేసి అట్టిదానితో వేధచేయవలెనని గ్రహించవలెను.

## తారశోధనవిధి

శ్లో॥ ఘనసత్వనాగవంగైః బహుళశః పరిశోధయేత్తు తారవరం ।
దశబల ఘ్రాణాంభిరతః శుక్లనుతాన్నేహాయుక్తైశ్చ ॥ 23

23. టీక :- అభ్రకసత్వము, సీసము, తగరము, వీనితో పలుమార్లు వెండిని శుద్ధిచేయవలెను. అట్టివాడు యావన దశ

యందలి శరీరమును పూజించుటయందు సక్తుడుగా యుండవలెను. ( శాక్తాగమోక్త శక్తిపూజాతత్పరుడుగా నుండవలెనని భావము ) శుక్లముని యనెడి సిద్ధమతము ననుసరించి తైలయోగములచేగూడ వెండిని శోధించవలెను. ఇచట శోధించుట యనగా వాపనము చేయుచూ సాధించుట.

## తారశోధనవిధి ( ప్రకారాంతరము )

శ్లో॥ శిఖిగైరిక దళిత కాసీ సరహితాభ్రసత్వర్జిసింధు కర్పరవిః ।
యుగపద్ద్విధాధ పత్రైవాలేపః చతుష్షష్టి మృదుమానైః ॥ 24

24. టీక :- మైలతుత్థము, గైరికము, అర్ధభాగము అన్న భేది, వీనితో రహితముచేయబడిన అభ్రకసత్వము అనగా భస్మముచేయబడిన అభ్రసత్వము సర్జక్షారము, సైంధవ లవణము, కఫరి, కాసీసము, వీటి కల్కమును 64వ వంతు ప్రమాణములో పత్ర లేపమునైనా చేయవలెను. సిద్ధతారమగును. ఇచట పత్రమనగా పూర్వ శ్లోకానుబంధమునుబట్టి తార పత్రమును గ్రహించవలెను. పై జెప్పిన ప్రమాణమును యొకేసారిగాని, లేక రెండుసార్లుగాని ఉపయోగించవలెను. ఇట్లు సిద్ధతారమగువరకు చేయవలెనని మృదుమానైః అనెడి బహువచనము సూచించుచున్నది.

## తారశోధనకు యోగపంచకము

శ్లో॥ గసిరకసితు, రరితురదత, గలగసితురపూర్వకం క్రమశః ।
దలతరదల, కరగదరవి, యోగేన తుషడైకైకం ॥ 25

25. టీక :- వెండిని శుద్ధిచేయుటకు అనగా వేధయోగ్యముగా జేయుటకు 5 యోగములను జెప్పుచున్నాడు. ఇందు ఆ రేసెఅక్షరముల కొక వర్గముగా విభజించి పూర్వార్థములో 3 వర్గములను, ఉత్త

రార్థములో రెండువర్గములను జెప్పినారు. 'గసిరకసితు' అనునది ఒక వర్గము. ఇందొకొక్క అక్షరము ఒకొక్క ద్రవ్యమునుసూచించును. ఉ. గ. అనగా గంధకము. సి, సైంధవలవణము. ఇట్లే ఇతరద్రవ్యములను గ్రహించవలెను. ఇది గుకుముఖ్యైక వేద్యము.

## పై యోగములతో తారశోధనక్రమము

## తారార్క శోధనము

శ్లో॥ ఏకద్వికేన చంద్రం చతుష్షట్పంచాష్ట సప్తరవి సోమం ।
స్వేచ్ఛా క్రమవృద్ధ్యావా తావత్యస్తా రసంయుతంస్యాత్ ॥ 26

26. టీక :- పైవర్గములైదింటిలో యే రెండింటితో నైనా వెండినిగాని, రవిసోమమును (రాగి, వెండికలసిన ధాతువును) గాని శోధించవలెను. రవిసోమము 7 ప్రకారములుగానున్నది. యెట్లన : - 4-6; 5-8, ఈ ప్రకారముగా అనగా 4 పాళ్లురాగి, 6 పాళ్లు వెండి, లేక 5 పాళ్లురాగి, 8 పాళ్లు వెండి యీ ప్రకారముగా కలుపవలెను. ఇందు ప్రథమ యోగములో 2 భాగములు వెండి అధికముగానున్నది. ద్వితీయ యోగములో 3 భాగములు వెండి అధికముగానున్నది. ఇట్లు ఏకోత్తర భాగవృద్ధిగా వెండిని కలుపుచూ 7 భాగములు వెండి అధికముండువరకు కలుపవచ్చును. అట్లు చేసిన 7 ప్రకారములగు రవిసోమములు తయారగును. ఇందు ఇష్టము వచ్చిన యోగమునను సరించి రవి సోమమును జేసి దానిని పై జెప్పిన యోగపంచకమందలి యే రెండు వర్గములతోనైనా శోధన జేయవలెను.

## జారణాబిడము

శ్లో॥ శ్యామశిలాంజనమూలక కాంతాద్రుమవర్త శశాంక నిశాద్రిః ।
రసకమయూరగ్రీవక పునరుగ్రతుశంఖ సంఘూర్ద్వైః ॥ 27
చతుష్షష్టి క్రియారి చరణ సంగ్రహాచ్ఛతుష్టంకం శంఖైరన్యైర్మైః ।
త్రిభిస్సంయుక్తైర్గారణమేతచ్ఛ్రేష్ఠం బిడమిహావిహితం రసాష్టమాంశేన॥ 28

27. టీక - సైంధవలవణము, మణిశిల, చుర్మారాయి, ముల్లంగి, ప్రేంఖణము, కొడిశచెట్టు, గంధకము, కర్పూరము,

సనపు, శైల నిర్యాసము, కఫరి, మూలతుద్ధ, పున = పునర్నవ = గలిజేరు, సంగల్వకోష్ఠు, ఆగ్నవము, శంఖము మొదలగునవి క్షారద్రవ్యములు 28. క్రియారి = జ్ఞానము, చరణ = వేరు (అనగా జ్ఞానవల్లియొక్క వేరు = గంజాయివేరు) దీనిసాహచర్యముచే చతుష్షష్టి అనగా 64 దివ్యౌషధుల మూలములు ఇచట చరణ పదము లక్షణయారసకారోప యుక్తమగు సర్వాంగములకు వర్తించును. గాన చతుష్షష్టి దివ్యౌషధులు - గంజాయి వీటిని యథాలాభముగా సంగ్రహించవలెనని తాత్పర్యము టంక = వెలియారము (క్షారము) చతుష్టంకం అనగా సర్జక్షార - యవక్షార - టంకణక్షారములనెడి మూడు క్షారములతో గూడిన శంఖములు (సున్నము) చతుష్టంకమనబడును. యీ జెప్పిన వస్తువులతో తయారు చేయబడిన బిడము మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈ బిడమును రసమునకు 8వ వంతు పెట్టి జారణ సంస్కారమును జేయవలెను.

## జారణబిడము (ప్రకారాంతరము)

శ్లో॥ శతపుటిత జలదచూర్ణం రవిరస పరిపీత సత్వసలిల కరం ।
ఉడునాగభస్మగళిత గోజలశతపీత గంధ టంకణ బిడం ॥ 29

29. టీక - నూరు పుటములు పెట్టిన అభ్రకమును జిల్లేడు రసముతో శతభావనలు జేసి దానియందు సత్వములను ద్రవింపజేయు డావరడండి మొదలగువాటి క్షారములను గలిపి అందు 27 సార్లు నాగభస్మమును కలిపి వడియగట్టిన గోమూత్రమును జేర్చి ఆ ద్రవమందు గంధకము వెలియారము అను వాటిని నూరుసార్లు భావన చేసినచో బిడమగును.

## ద్రావణ - జారణ - రంజన క్రియలు

శ్లో॥ లవణ క్షారోపర సైః మూత్రైర్భస్మభిస్సరక్త వర్గైశ్చ ।
ద్రావణ జారణ రంజనమేభిః కురు హంసపాకేన ॥ 30

30. టీక – ఉప్పులు, క్షారములు, ఉపరసములు, వీటితో ద్రావణక్రియను, మూత్రములు, భస్మములు, వీటితో జారణ క్రియను రక్తవర్గముతో రంజన క్రియను హంస పాక యంత్ర సహాయమున చేయవలెను.

## సర్వధాతు జారణ బిడము

శ్లో॥ నవసారం గంధకం చ శిగ్రుతోయేన భావయేత్ ॥
తతో జంబీరతోయేన జారణం సర్వధాతుషు ॥ 31

॥ ఇతి బిడ వర్గః ॥

31. టీక – నవాసారము, గంధకము, వీటిని ముందుగా ములగచెక్క రసంతోను, పిదప నిమ్మ రసముతోను శత భావన చేసి తయారుచేసిన బిడము సర్వధాతువులను జారణ చేయును.

ఇట్లు బిడ వర్గము ముగిసెను.

## రసశోధనము

శ్లో॥ గుడకోద్రవటంక సర్షప గృహధూమోర్ణానాళ సంశుద్ధః ।
శుభ తిథి నక్షత్రముహూర్తే చోత్తరం[illegible]బృంహయేత్తురసం ॥ 32

32. టీక :- బెల్లము, ఆరికెలు, నెలయూరము, ఆవాలు, కరిధూపము, గొర్రెబొచ్చు, పులికడుగు వీటితో పాదరసమును శుభతిథ్యాదులనుజూచి మంచికాలమందు శుద్ధిచేయవలెను. పిదప చారణ సంస్కారముతో బృంహణ చేయవలెను.

## చారణావిధి

శ్లో॥ యవచించి కార్కదుగ్ధం త్రిపుటమర్దితో చరతి రసః క్షిప్రం ।
మరిచవిషోసురిసింధు భిన్నః సలిఘాంర సాధేన ॥ 33

33. టీక :- పిచ్చి కుసుమవంటి ఆకృతిగల ఓషధి (యవచించిక), జిల్లేడుపాలు వీనితో మర్దింపబడిన పాదరసము మూడుపుట

ములు వేయబడిన (అభ్రకముఅనుమాట అధ్యాహారము) దానిని వేగ ముగా తినును. గాని ప్రథమమున పాదరసమునకు మిరియాలు, శొంఠి ముంప, ఆవాలు, సైంధవలవణము, సదాప, ఆరనాళము (పులికడుగు) వీటితో బాగుగా మర్దనసంస్కారము జరిగియుండవలెను.

## చారణావిధి (ద్వితీయప్రకారం)

శ్లో॥ హింలమోచికోష్ట కంటక కాబేరి బదరసింధు సహితంవా ।
హంస్తకవేన హింగోళక మాహుర్బలివస వంగాభ్రాదీన్ ॥ 34

34. టీక :- చిలుకతోటకూర, ఉష్ట్రకంటకము, నేలఉసిరి, రేగు, సైంధవలవణము, వీటితో కూడుకున్న గంధకము, వంగాభ్రము మొదలగువానితో చేతితో మర్దనచేసినచో గోళకమగును. పాదరసము గోళకమగునని భావము. వంగాభ్రకమనగా తగరము, అభ్రకముకలిపి పుటములుబెట్టి తయారుచేయబడిన ద్రవ్యము.

## చారణావిధి (తృతీయప్రకారం)

శ్లో॥ పీలుకదళి కాస్య శ్వేతకశిగ్రుశి ఘాచణకజ క్షారై ర్వా ।
పటుకటు కాంజిక సహితా శ్రాభ్రాద్యైః పేషితోరసశ్చరతి ॥ 35

35. టీక :- కొండగోగు, అరటి, ఆస్య=ఆస్యఫల=ఉమ్మెత్త, గవ్వలు, ములగ, సదాప, వీటిని కాల్చిచేసిన క్షారములు, చణక క్షారము (అనగా శనగపులుసు) వీటితోగాని; సైంధవలవణము మొదలగు ఉప్పులు, మిరియాలు, పులికడుగు, శనగ పులుసు వీటతోగాని మర్దనచేయబడిన రసము అభ్రకగ్రాసాదులను తినును.

## చారణావిధి (చతుర్థప్రకారం)

శ్లో॥ అలాబుకా కోలాకీతుంబురు ముశలి పునర్నవాన్వితమైః ।
చణకామ్లేన చచారయ తద్వత్ ఖపిండతాంయాతి ॥ 36

36. టీక :- చేదుసొర, చేదుపొట్ల, తుంబురుఅనే వృక్షవిశేషము నేలతాడిగడ్డ, గలిజేరు, వీటిలో యొకదానిని గ్రహించి శనగపులుసుతో కలిపి రసమునుమర్దించినచో గ్రాసమును తినును. అభ్రకముతో కలిసి గోళమగును.

## చారణావిధి (పంచమ ప్రకారం)

శ్లో॥ వంగాభ్రకాన్మునేత సస్నృపవర్తక శుల్బపారదేన సమం।
కుర్యాదేతేత్ స్వేదం పిండీభవతి నచాత్ర సందేహః॥ 37

37. టీక :- వంగాభ్రకము, పుల్లప్రబ్బలి, రాజావర్తము, రాగి, పాదరసము, వీటిని సమభాగములుగా గ్రహించి బాష్పయంత్రమున స్వేదముచేసినచో తప్పక గోళమగును.

## చారణావిధి (షష్ఠ ప్రకారం)

శ్లో॥ సూతఘన వంగతుల్యం రంభాబీజం చరేచ్చవంగాభ్రం।
వంగ నిషేచిత కాంజిక పీతోప రసాది కంచరతి॥ 38

38. టీక - పాదరసము - అభ్రకము - తగరము - వీటిని సమంగా గ్రహించి అరటి రసముతో పలుమార్లు పుటము లిడిన అది వంగాభ్రమగును. దానిని పాదరసము తినును. మరియు పులికడుగులో తగరమును పలుమార్లు కరిగిపోసిన పిదప ఆ పులికడుగుతో పలుమార్లు భావన చేయబడిన ఉపరసాదులను రసము తినును.

## సముఖ చారణావిధి

శ్లో॥ హాటకతారముఖే నాచారయేత్ ఖేచరాంగ ఘామిశ్రం॥
కురుబోధి సత్వబీజం సిద్ధిః స్యాదేవ కర్తవ్యే॥ 39

39. టీక :- బంగారము, వెండి, అనువాటిని ప్రథమమున అన్నభేది, బోళము, పటిక, వీటితో కలిపి రసమందు ముఖముగా

గ్రసింపజేసి శ్వేతసాస్లముతో బీజముగా తయారుచేయుము. చేయబడిన రస సాధనములో తప్పక సిద్ధికలుగును.

## నియామనవర్గము

శ్లో॥ దద్యాదాఖు భేకపుంఖైః తత్కిం చక్రోరగాతీ మీనాహ్యైః ।
హఠపారావత కోకిలకంఠ శిఖితిత్తిరె నియామయతి ॥ 40

40. టీక :- రససాధకుడు రసమునకు; యెలుక, కప్ప, వెంపలి చెట్టు, గ్రంధితగరము, సర్పాక్షి, క్షుద్రమత్స్యములు, మొసలిభేదము, పావురము, కోకిల, మంగచెట్టు, నెమలి, తీతుకపిట్ట అనెడి వస్తువులతో నియమనమును జేయుచున్నాడు.

## క్రామణవిధి

శ్లో॥ హంసాఖ్యాయ సకమలం పిష్ట్వాలుం గేస్థితో మాసమేకం ।
సహదేవీ వరకామినీ వికటవిషోవపైః క్రామయతిరసం ॥ 41

41. టీక :- పాదరసము, ఉక్కు, రాగి, వీటిని మాదీఫల రసముతో మాసం రోజులుమర్దించి సహదేవి, త్రిఫలములు, ప్రేంఖణము, సోమలత, శంఖపాషాణము వీటితో సంస్కరించినయెడల రసము క్రమించును.

## హేమాకృష్టి

శ్లో॥ ఆయస సస్యకధాతుం త్రిగుణేన తురంజయేత్తారవరం ।
తుత్థాదీనాం పునరపి తారం జాంబూనదంభవతి ॥ 42

42. టీక :- ఉక్కు, మైలతుత్థము వీటిని వెండికి మూడు రెట్లుగా గ్రహించి వెండియందు వాపనజేసి రంజింప జేయవలెను. పిదప తుత్థము మొదలగు వానితో రంజన చేసినయెడల వెండి బంగారుగా మారును.

## జోడీవిధి

శ్లో॥ తద్వర్గామృత ... దంతీ కంకుష్ఠ వేష్టితరసాతః।
దీపస్విన్నో బహుశః ... లేపాద్భవర్ణ్యర్థం॥ 43

43. టీక :- పైజెప్పిన ఉక్కు మొదలగు వస్తువర్గము, లక్క, నేపాళాలు, కంకుష్ఠము, పీటికల్క ముతో కవచము చేయబడిన పాదరసమును దీపముపైని పలుమార్లు స్వేదనముచేసి దానిని వెండి రేకులకు లేపము చేసినచో జోడీచేయుటకు తగుబంగారమగును.

## జోడీసంస్కారము

శ్లో॥ గోన రతిలజధస్యతమై కంతద్ద్రావణం విషవియుక్త మహౌష ధైర్వర్గః
రక్తకషాయ విపాచిత స్వర్ణం స్యాదేవతు తారస్య॥
లేపిత రజత దళార్థం అసంఖ్యేయార్థ కృత్యస్య॥ 44

44. టీక:- చండికాతృణము, గంధతృణము, నువ్వుకంప, పీటి క్షారములలో యొకటి శ్రేష్ఠమైన ద్రావణ క్షారమగును. దీనితో విషములేని ద్రావణ గణౌషధులుచేరిన యెడల శ్రేష్ఠమైన ద్రావణ వర్గమగును. ఇట్టి ద్రావణ వర్గమును, రక్తగణమునుకలిపి కషాయము కాచి దానియందు పాకముజేయబడిన జోడీబంగారముగా జేయబడిన వెండిరేకు బంగారుగా మారును. నానాప్రకారములగు హేమరచనా విధానములలో యీ వెండిరేకునకు రసభస్మను లేపముచేసి జోడీ చేయుట యొకవిధముగా గ్రహింపవలెను. అనగా ఇట్లనేక ప్రకారములు గలవని భావము.

## రససిద్ధిసాధనము

శ్లో॥ వంగాభ్రం యోనిసమం వాహిత మురగేంద్రం వాహయెత్త్రిగుణం।
దద్యోని కనకతారై రససిద్ధిరేక పంచమార్ధేన॥ 45

45 టీక :- ఉక్కును సమభాగ సీసమందు వాపనజేసి దానిని దాని మూడవవంతు వంగాభ్రమందు వాపనజేయవలెను. అయ్యాని తద్యోని పదవాచ్యమగును. అట్టి యోని - బంగారము - వెండి అనువాటి పదవపాలుచే పాదరసము సిద్ధించును.

# తారాకృష్టి విధి

శ్లో॥ రసఘనతాలక వజ్రార్కర సైర్విపాచితం బహుశః।
అశ్వత్థ క్షారై ర్లేపాత్ రవిరిందుత్వం ప్రయాతి ॥ 46

46. టీక -: పాదరసము, అభ్రసత్వము, తాలకము, అను వాటిని ఉసిరిగ రసము, జెముడు, జిల్లేడు పీటిపాలు, వీటియందు పలు మార్లు పాకము జేసి అందు రావిపట్ట క్షారమును జేర్చి ఆకల్కముతో రాగి రేకులకు లేపముచేసి **పాకము** చేసిన యెడల తారదళ మగును.

# తారహేమ - రంజనము

శ్లో॥ గోపీ సితబీజ పూరక పక్వం బహుశః పరిభావయేన్ని దిగ్ధికాయాః।
శిలయావాపిత కనకం దశేందు వాపాచ్ఛతో యోగః ॥ 47

47. టీక:- సురాష్ట్ర దేశమందు పుట్టిన తెల్లగోపీచందనమును పలుమార్లు మాదీఫలరసమందు పక్వముజేసి వాకుడురసముతో భావ నలు జేయవలెను. అట్లేమణిశిలనుగూడ వేరుగా తయారుచేయవలెను. వీటిలో మణిశిలను వన్నెతక్కువ బంగారమందు పదిరెట్లున్ను; గోపీ చందనమును వన్నెతక్కువ వెండి యందు నూరురేట్లును వావముచేసి నచో హేమరంజనము-తారరంజనము - జరుగును. అనగావన్నె పెరు గునని భావము.

# అభ్రక - అయస్కాంత - సత్వపాతనం

శ్లో॥ జలదాత్తు బద్ధపటలాత్పతతి లఘుబద్ధ శోధనంపిండం।
కాంతాదపి పతతి మృదుభాగాక్రుత పీతమాత్రేణ ॥ 48

48 . టీక:- బలమైన రేకులు గల అభ్రకముగాని- కాంతము గాని అజశృంగ (బద్ది) కషాయముతో పలుమార్లుభావనచేసి కొలిమిలో యూదినచో సత్వమును విడుచును.

# రసాయన క్రామణాది సామాన్య విధులు

శ్లో॥ వంగభుజంగ ముఖాభ్యాం నిబద్ధసూతో సభక్షణీయ ఇతి ।
కుష్ఠాదిరోగ మావహురమ్మాసాద్యైరశుద్ధ బంధమపి ॥ 49

అభ్రాదంబుదబద్ధం గుంజాసర్షపమాత్రం కటుకఫలం కర్పూరవత్పత్రే ।
పయసా కటుకంఘృష్ట్వానస్యందద్యాత్ రసస్య సంక్రమణం ॥ 50

తాలమలాయస్కాంతానాం మలంఖేచరాణాం తదేవఫలం ।
గోమూత్రసింధుయుక్తం కర్కోటీరసం పిబేద జీర్ణెతు ॥ 51

కపోతకాకమాచీ కుళుత్థమపి పరిహారస్వయత్నేన ।
క్షేత్రీకృత్వా దేహం సురతరు కంగూపల శక్తైతై ర్వా॥ 52

ఫలముపయుక్తా జీవతి వర్షశతానాం సమూహామపి ॥ 53

49. టీక:- తగరము- సీసము- అనువాటితో బద్ధమగురసమును తినరాదు. తింటె కుష్టుమొదలగు రోగములు వచ్చును. మూసాదులతో చేయబడినఅశోధితరసభస్మగూడ రోగజనకమగును. (50) అభ్రకముతో బద్ధమగురసమును సేవించవలెను. రసమునకు మనమిచ్చిన శక్తిభేదమునుబట్టి గుంజాప్రమాణము చొ॥ గాని ఆవగింజప్రమాణము చొ॥ గాని సేవించవలెను. చేదు పొట్లకాయ ముక్క, పచ్చకర్పూరము, తమలపాకులతో గూడ సేవించవలెను. నీటితో చేదు పొట్లకాయను అరగదీసి ఆ గంధమును నస్యము చేయవలెను. అట్లు చేసిన తినిన రసము శరీరమందు చక్కగా సంక్రమించును. (51) ఇట్లే తాళక పతంగము - కాంత మండూరములు - రస పతంగము మొదలగునవి-వీటిని సేవించునపుడుగూడ క్రామణ క్రియను అవసరమును బట్టి చేయవచ్చును. తినినరసము జీర్ణముకానపుడు గొడ్డు ఆగాకార దుంపరసమును గోమూత్రము-సైంధవ లవణములతో త్రాగవలెను. (52) పావురము, కాచికూర, ఉలవలు, వీటిని రససేవనకాల

ములో నెంతమాత్రమూ సేవింపరాదు. మరియు, దేవదారు, కొర్రలు కలకండ, సదాప, ఏలకులు. దోసపండు మొదలగు వాటిని రస సేవనకు ముందుగా సేవించవలెను. ఇట్లు సేవించుటకు క్షేత్రీకరణమందురు. 53 అట్లుచేసినచో అనేక వందల సంవత్సరములు జీవింపగలడు.

## వేధానంతరకర్తవ్యము

శ్లో॥ ఇదమిత్ర పరంగుహ్యం కృతాదివేదార్థ భూమిఖనిఖాతం ।
మా సంస్థాపయనిద్ధం తాడనదహనంచ కర్తవ్యం ॥ 54

54. టీక:- ఇచట యొక రహస్యముగలదు. యెద్దియన:- వేధచేయబడిన వస్తువును మాసం రోజులు భూమిలో పాతిపెట్టి పిదప తాడన- దహనాదికృత్యములను జేయవలెను.

## రసవిద్యారక్షణవిధి

శ్లో॥ కర్తవ్యం మైత్రీకరణాదిముదితాపేక్షా సర్వసత్వేషు ।
ఉష్ణీషాది వరక్షాబలి రపిదేయః ప్రయత్నేన ॥ 55

55. టీక:- సర్వప్రాణులయందు స్నేహమును, సంతోషమును చేయతగును. గాని రసవిద్యను మాత్రము తలపాగాతో (శిరో వేష్టనముతో) శిరస్సును రక్షించు చందంబున రక్షించుచుండవలెను. యత్నపూర్వకముగా పూజలనుగూడ చేయుచుండవలెను.

## గ్రంథపారంపర్యము

శ్లో॥ దారిద్ర్యార్ణవమగ్నం సత్వందృష్ట్వాద్విపంచ వింశతిమం ।
కరుణావేశిత మతిమాన్ కనకకరం నాగబుద్ధయె కథితం ॥ 56
తచ్ఛిష్యాకుపాత్రమనుజందాతవ్య మిహార్థినె స్వదేశంమపి ।
మాత్రుకయాప్రతిబద్ధంను గోపయే త్త్వరిత కామస్య ॥ 57

56. టీక:- దరిద్ర సముద్రములో మునిగియున్నట్టిన్ని తనశిష్యకోటిలో 50 వ పురుషుడగు నాగబుద్ధి యనువానినిజూచి దయార్ద్రహృదయుడగు నాగార్జునుడు ఈహేమ విద్యను జెప్పెను. (57) గురుభక్తి మొదలగుగుణములు లేని నీచపాత్రను వదలి సత్పాత్రయందు తన దేహమున్నైనను యియ్యదగునుగదా! గాన మాతృకలు (అకారాది క్షకారాంత వర్ణములు) తో నిర్మింపబడిన యీరసవిద్య యెల్లపుడు రక్షించుకోతగినది కదా! అనగా తొందరపడి పాత్రా పాత్ర జ్ఞానములేనిదే యీయరాదు. ఈవిషయమునే 'సంవిదాదేయం' అని శ్రుతికూడ జెప్పుచున్నది.

పిమ్మట శ్రీశైల పర్వతమందలి యక్షిణీ సాధనాదులను జెప్పుచున్నాడు :-

## కథోపోద్ఘాతము

శ్లో॥ శ్రీశైలపర్వతస్థోసౌసిద్ధో నాగార్జునో మహాన్ ।
సర్వ సత్వోపకారీచ సర్వభోగగుణాన్వితః ॥ 58

ప్రార్థితో దదతే శీఘ్రం యస్యయస్య హియాదృశం ।
దృష్ట్వా త్యాగంచ భోగంచ సూతకశ్య ప్రసాదతః ॥ 59

సర్వసత్వ మహాబోధి కారణేన స్థితైవచ ।
తేషాం ముఖ్య ప్రధానశ్చ రత్నఘోషః ప్రభాకరః ॥ 60

కృతాంజలిపుటో భూత్వా నాగార్జునపురః స్థితః ।
పృచ్ఛతే రసకర్మాణి విద్యాదానం దదస్వమే ॥ 61

(58) టీక:- శ్రీశైలపర్వతమందు సర్వప్రాణులకు హితవును గోరునట్టిన్ని, సమస్త భోగ గుణములతో గూడుకొనినట్టిన్ని నాగార్జునుడను సిద్ధుడొకడు గలడు. (59) అతను తనకుగల రస

సిద్ధి ప్రభావముచే యెవరేది కోరినను వారివారి కోర్కెల దీర్చు చుండెడివాడు. (60) ఆయనకు సర్వసత్వ మహాబోధి, శూరసేనుడు, రత్నఘోషుడు, ప్రభాకరుడు మొదలగు శిష్యులు గలరు. అందు రత్నఘోషుడు ముఖ్యుడుగా నుండెను. (61) యొక నాడాయన గురువగు నాగార్జుని యెదుట చేతులు జోడించి ప్రసన్నుడై తనకు రసవిద్యాదానము జేయమని ప్రార్థించెను.

మూ॥ నాగార్జున ఉవాచ ॥

సాధు సాధు మహాప్రాజ్ఞ తుష్టోహం భక్తిత స్తవ ।
కథయామి న సందేహో య త్తత్పృష్టం త్వయానఘ ॥ 62

వలీపలిత నాశంచ తథా కాలస్య వంచనం ।
యథా లోహే తథా దేహే క్రమతేనాత్ర సంశయః ॥ 63

సహస్రాయుత లక్షంచ కోటివేధీ భవేద్రసః ।
తదహం సం ప్రవక్ష్యామి సాధనంచ యథావిధి ॥ 64

సత్వానాం బోధనార్థాయ సాధితావట యక్షిణీ ।
మయా ద్వాదశ వర్షాణి భుక్తః క్లేశో మహాన్ ఖలు ॥ 65

తస్యాః కేదృష్ట దివ్యానాం దివ్య వాచా మయా శ్రుతా ।
అదృష్టా ప్రార్థితా దేవీ దృశ్యాత్వం భవ సాంప్రతం ॥ 66

62. టీక :- పిమ్మట నాగార్జునుడు జెప్పుచున్నాడు. మంచిది! మంచిది! మహాప్రాజ్ఞుడవగు ఓ రత్నఘోషుడా! నీ భక్తికి సంతసించితిని. నీవడిగినదానిని చెప్పెద. (63) పాదరసము ముదిమిని బోగొట్టును, కాలమును వంచించును అనగా చిరాయుష్యము నిచ్చును. లోహమును వేధించు చందంబున దేహమును గూడ వేధించును. (64) సహస్ర వేధి, అయుత వేధి, లక్ష వేధి, కోటి వేధికూడ యగును. దాని సాధనమును యథావిధిగా జెప్పెద.

(65) ప్రాణుల బోధ (జ్ఞానము) కొరకు వటయక్షిణి యనెడి దేవతను ప్రథమములో సాధించితిని. ఆ సాధన క్రియలో 12 సంవత్సరముల కాలమువరకు గొప్ప క్లేశము ననుభవించితిని. (66) ఆ క్లేశానుభవ కాలములో అనేక దివ్యములు గోచరించుచుండెడివి. వానిలో నొకటగు వటయక్షిణి దివ్యవాక్కుచే నాకు వినవచ్చెను గాని కంటబడలేదు. అపుడా దేవిని దృగ్గోచరమగునట్లు ప్రార్థించితిని.

మూ॥ వటయక్షిణ్యువాచ ॥

సాధు సాధు మహాసిద్ధ తవభక్త్యామహాత్మనః ।
యత్కార్యాహ్వానితా భద్రతత్సర్వంప్రద దామ్యహం ॥ 67

67. టీక :- వటయక్షిణి పలుకుచున్నది మంచిది! మంచిది! ఓ మహాసిద్ధుడా! నీ భక్తికి సంతసించితిని. యేపనికి నన్ను పిలచితివో దానిని నీకిచ్చెదను.

మూ॥ నాగార్జున ఉవాచ ॥

తుష్టాత్వంయదిమాం దేవిక్లిష్టో ద్వాదశ వత్సరం ।
ఆత్మసత్యంతు మేదద్యాః తతః పశ్చాద్రృపిమ్యహం ॥ 68

68. టీక :- నాగార్జునుడు జెప్పుచున్నాడు: ఓదేవీ! నీవు నన్నుగూర్చి సంతుష్టురాలవైనచో నేను 12 సంవత్సరములనుండి క్లేశము నందుచుంటినిగాన ముందుగా నీవు దర్శనమునిమ్ము పిదప మనవి చేసుకొనెదను.

మూ॥ శ్రీవటయక్షిణ్యువాచ ॥

సత్యం సత్యం పునస్సత్యం అహోవాచా వృథాకథం ।
యత్కించిత్రాన్సర్థ్యతే సిద్ధతత్సర్వంప్రద దామ్యహం ॥ 69

69. టీక :- నటయక్షిణి చెప్పుచున్నది: ముహూర్తానికి నిజము. నామాట వ్యర్థ మెట్లగును? ఓ సిద్ధుడా! నీవు దేనినడిగిననూ అవంతయు చెప్పెదను.

మూ। నాగార్జున ఉవాచ ॥

యదిత్వం దేవి తుష్టాసి మద్భక్త్యాభ క్తవత్సలె ।
దుర్లభంత్రిషులోకేషు రసబధం వదాధునా ॥ 70

యేన కేనాప్యు పాయేన ప్రకరోమి మహోద్భుతం ।
సాధనం సూతకస్యాపి మృత్యు దారిద్ర్య నాశనం ॥ 71

గుహాప్రసాద సహితం సశైలవన కాననం ।
కుర్వేహం కాంచన మయం లోకానాం హితకామ్యయా ॥ 72

భోజనం వస్త్రతాంబూలం స్వమిత్రేభ్యో దదామ్యహం ।
ఆత్మఖ్యాతిం కరిష్యామి అస్మింస్తుపృధిపీతలె । 73
తదుపాయం వరారోహే కథయ స్వప్రసాదతః ॥

70. టీక :- నాగార్జునుడు జెప్పుచున్నాడు: ఓ దేవీ! నీవు సంతుష్టురాలవైతివేని త్రిలోక దుర్లభమగు రసబంధమును జెప్పుము. (71) మృత్యువు, దరిద్రము, వీటిని నశింపజేయునట్టి రసబంధమును యెంత కష్టమైననుజేసెదను. (72) పర్వత గుహలు, మేడలు, పర్వతములు, అడవులు మొదలగు వాటినన్నిటిని లోక హితవు కొరకు బంగారు మయములుగా జేసెద. (73) నా మిత్రులకు భోజన, వస్త్ర, తాంబూలాది భోగముల నిచ్చెదను. ఈ భూలోక మందు నా ప్రఖ్యాతిని ప్రసరింప జేసెదను. ఓ దేవీ! రస బంధోపాయమును జెప్పుము.

మూ॥ వటయక్షిణ్యువాచ ॥

యత్కించిత్ప్రార్థ్యతే సిద్ధతత్సర్వం ప్రదదామి తే । 74

కృతకార్యం యథాశ్రద్ధ్యం తిష్ఠేహం త్వాస్సమీపతః ।

సర్వలక్షణ సంపూర్ణోయస్తు లక్షస్య పోషకః ॥ 75

తస్యస్పర్శావలోకేన యుష్మత్సిద్ధిర్భవిష్యతి ।

మయాతస్య శ్రుతం వాక్యం ప్రార్థితశ్శాలివాహనః ॥

యుష్మత్సామర్థ్య యోగేన సాధయామి మహారసం । 76

74. టీక :- వటయక్షిణి చెప్పుచున్నది. ఓసిద్ధుడా! నీవు దేనిని కోరితే దానిని యిచ్చెదను. (75) నీ కార్యమును సాధించు వరకు నీవద్దనే యుండెదను. సర్వ రాజ లక్షణములు గలవాడు లక్షాధిక జన పోషకుడు అగువాని స్పర్శాదుల వలన నీ కార్యము సిద్ధించగలదని నేను వింటిని. అట్టి లక్షణ ములు గలవాడు శాలివాహనుడు గలడు. వానిని ప్రార్థించి తిని. (76) మీయుభయుల సామర్థ్యమును బట్టి మహారస సిద్ధిని సాధించెదను.

మూ॥ నాగార్జున ఉవాచ

సువర్ణ రత్నభాండారం కుమారేణచ సుందరి ।

నివేదితం మయాత్మానం ఆదేశోదేవి దీయతాం ॥ 77

77. టీక:- ఓ దేవి! నాయొక్క స్వర్ణరత్నాది ద్రవ్యజాత మును నాకుమారునిగూడ నీకుసమర్పించుచుంటిని. గాన నన్ను గూర్చి ఆజ్ఞనిమ్ము.

మూ॥ వటయక్షిణ్యువాచ ॥

యత్కించిత్ప్రార్థ్యతే సిద్ధ తత్సర్వం ప్రదదామి తే । 74

కృతకార్యం యథాతథ్యం తిష్ఠేహం త్వత్సమీపతః । 75
సర్వలక్షణ సంపూర్ణోయస్తు లక్షస్య పోషకః ॥

తస్యస్పర్శావలోకేన యుష్మత్సిద్ధిర్భవిష్యతి ।
మయాతస్య శ్రుతం వాక్యం ప్రార్థితశ్శాలివాహనః ॥
యుష్మత్సామర్థ్య యోగేన సాధయామి మహారసం । 76

74. టీక :- వటయక్షిణి చెప్పుచున్నది. ఓసిద్ధుడా! నీవు దేనిని కోరితే దానిని యిచ్చెదను. (75) నీ కార్యమును సాధించు వరకు నీవద్దనే యుండెదను. సర్వ రాజ లక్షణములు గలవాడు లక్షాధిక జన పోషకుడు అగువాని స్పర్శాదుల వలన నీ కార్యము సిద్ధించగలదని నేను వింటిని. అట్టి లక్షణములు గలవాడు శాలివాహనుడు గలడు. వానిని ప్రార్థించితిని. (76) మీయుభయుల సామర్థ్యమును బట్టి మహారస సిద్ధిని సాధించెదను.

మూ॥ నాగార్జున ఉవాచ

సువర్ణ రత్నభాండారం కుమారేణచ సుందరి ।
నివేదితం మయాత్మానం ఆదేశో దేవి దీయతాం ॥ 77

77. టీక:- ఓ దేవి! నాయొక్క స్వర్ణరత్నాది ద్రవ్యజాతమును నాకుమారునిగూడ నీకుసమర్పించుచుంటిని. గాన నన్ను గూర్చి ఆజ్ఞనిమ్ము.

# వాసిష్ఠమాండవ్య రసవిద్యా

సూ॥ వటయక్షిణ్యువాచ

శ్లో॥ సాధు సాధు మహాప్రాజ్ఞ మమాదేశ ప్రపాలక ॥ 78
సాధయామిన సందేహో యుష్మత్సత్యేన సాధక ।
పునరన్యత్ప్రవక్ష్యామి మాండవ్యేన యథాకృతం ॥ 79
రసోపర సయోగేన సిద్ధంసూతం సుసాధితం ।
విద్ధం శుల్బాయసం నాగంప్రాజ్ఞార్థే కాంచనం కృతం ॥ 80
తస్యపార్శ్వ వసిష్ఠేన రసకర్మావధారితం ।
శాస్త్రం వాసిష్ఠ మాండవ్యం గురుపార్శ్వ మయాశ్రుతం ॥ 81
తదహంసం ప్రవక్ష్యామి సాధనంచ యథావిధి ।
సహాయాః శోభనాః ప్రాజ్ఞాః నిరాలస్యా దృఢవ్రతాః ॥ 82
కులీనాః పాపహీనాశ్చ ధర్మజ్ఞాశ్చ జితేంద్రియాః ।
కోష్ఠికాచక్రనాలం చ గోమయాంగార మింధనం ॥ 83
ధమనీలోహపాత్రాణిచషకాః కాంజికం బిడం ।
కర్పరాణి విచిత్రాణి నానా మూషాస్తథైవచ ॥ 84
సర్వమేలాపకం కృత్వా తతః కర్మసమారభేత్ ।
చతుష్కంతోరణం మాలా కుంభం వారి సమన్వితం ॥ 85
సితచందన విష్టాంగం సితవస్త్రావగుంఠితం ।
పంచరత్న సమంపూర్ణం దీపాక్షత సమన్వితం ॥ 86
పీఠం చతుష్కమధ్యస్థం స్థాపయిత్వా మహామునిం ।
చందనాగరుధూపైశ్చ నైవేద్యైర్వివిధై స్తథా ॥ 87
మహాప్రాజ్ఞ ప్రకర్తవ్యా మహాపూజన మాచరేత్ ।
కుమారీ కాస్తథాపూజ్యాః తజ్ఞాంతు ప్రార్థయేన్నరః ॥ 88
యుష్మదాజ్ఞా ప్రసాదేన సాధయామి మహారసం ।
ఆదౌతావద్రసం గ్రాహ్యం విశుద్ధం నిర్మలం దృఢం ॥ 89
ద్రవ్యైరసాయనేయోగ్యంతతః కర్మ సమారభేత్ ।
సుదృష్టం పాతితం సూతం సర్వదోషోఝ్ఝితంతతః ॥ 90
రసకసత్వ సంయోగాత్ జీర్ణ షష్ఠ గుణోత్తరః ।
కృష్ణాభ్రకసమంసూతం శోలయిత్వాతుజారయేత్ ॥ 91

సమేన గంధకం దద్యాత్ అగ్నిసోమేన నిర్దహేత్ ।
తీక్ష్ణం శుల్బం సునాగం చ సమావర్తం చ కారయేత్ ॥ 92

ఊష్మయంత్రస్య మధ్యస్థం జారితవ్యం ప్రయత్నతః ।
పునరన్యత్ ప్రకర్తవ్యం యథా చరతి కాంచనం ॥ 93

గోకర్ణీ చ సమాఖ్యాతా ద్వితీయా కృష్ణమంజరీ ।
యథాలాభం గృహీతవ్యా విశేషాచ్చేన్న లభ్యతే ॥ 94

యత్ర దేశే సముత్పన్నా భూతలే వా ధ పర్వతే ।
సమయస్తత్ర నిర్దిష్టః యే నేయం సఫలా భవేత్ ॥ 95

తస్మాత్సర్వప్రయత్నేన దృశ్య మంత్రేణ సంగ్రహేత్ ।
ఓం నమస్తేఽమృతసంభూతె బలవీర్య వివర్ధనే ॥ 96

బలం వీర్యం చ మే దేహి పాపాన్ మే జహి దూరతః ।
ఓం యేనేదం ఖనతె బ్రహ్మా యేనేదం ఖనతె హరిః ॥ 97

తేనాహం ఖనయిష్యామి పంచ సాంఖ్యేన పాణినా ।
మా ఉత్పత నిపతతె తిష్ఠతిష్ఠ సురేశ్వరి ॥ 98

సాధయిత్వాతు మె కార్యం పశ్చాత్స్వర్గం గమిష్యసి
అనేనైవతు మంత్రేణ కుర్యాత్సప్తాభిమంత్రితం ॥ 99

ఉత్పాట్యారవి సంయోగాత్ ఛాయాశుష్కాస్తు కారయేత్ ।
దగ్ధాసా మధుకాష్ఠేన యావద్భస్మ న గచ్ఛతి ॥ 100

సఫలా సా భవేద్దేవి మృత్యుదారిద్ర్యనాశనీ ।
ఊష్మయంత్రస్య మధ్యస్థం ఔషధీరసకాంచనం ॥ 101

అథవా విడయోగేన జారయేత్తు విచక్షణః ।
ఊర్ధ్వం వహ్ని రధశ్చాపో మధ్యే తు రససంస్థితిః ॥ 102

కాంచనం జారయేత్పూతే అగ్నిం దత్వా ముహుర్ముహుః ।
అనేన క్రమయోగేన యావద్దిన చతుష్టయం ॥ 103

స్ఫోటయేజ్జలమధ్యస్థం ప్రక్షాళ్య నిర్మలంకురు ।
ఉస్త్ర శ్తమునిపత్రాణి రజనీ కాకమాచికా ॥ 104

ఏతాని సమభాగాని ఆరనాళేన పేషయేత్ ।
అనేన క్రమయోగేన యావత్సప్తదినావధి ॥ 105

సఖ్యాద్వంధః ప్రకర్తవ్యోదివ్యౌషధి బలేనచ ।
సమ్యక్టంకణ నిభం సూతం చూర్ణయిత్వావిచక్షణః ॥ 106

బ్రహ్మపుష్పస్య నిర్యాసంపుట చ త్వారి దాపయేత్ ।
గోజిహ్వాకృతనిర్యాసంతేనై వతాదృశంకురు 107

శేఫాలికోత్థ నిర్యాసంపుట చ త్వారిదాపయేత్ ।
కాశ్మీరస్యర సెనై వతెనై వతా దృశం కురు ॥ 108

మాతులుంగరసే నై వపుటమేకం తు దాపయేత్ ।
తత స్సిద్ధం విజానీయాత్ వేధం శుల్బస్య దాపయేత్ ॥ 109

ఏవం జ్ఞాత్వా ప్రయత్నేన కురుకర్మవిచక్షణ ।
వర్ణసంఖ్యాప్రమాణేన నాగం భవతి కాంచనం ॥ 110

78. టీక :- నా శాసనమును పాలించెడి ఓ మహా ప్రాజ్ఞుడా! మంచిది! మంచిది! (79) మీ సత్యధర్మమునుబట్టి నీ కార్యమును సాధించెదను. మరియు మాండవ్యకృతమగు పంథను జెప్పెదను. (80) రసోపరసముల యోగ విశేషములచే పాదరసమును సాధించి, శుల్బాయసము సీసము వేధింపబడినవి. (81) మాండవ్యునకు ప్రక్క-నున్న వసిష్ఠుడు పైజెప్పిన పంథను గ్రహించెను వారియువురకు సంభాషణము వాసిష్ఠ మాండవ్యము అను పేర ప్రసిద్ధమగు రస శాస్త్రమైనది. దానిని నేను వింటిని. (82) దానిని నీకు చెప్పుచుంటిని. యెట్లన :- బుద్ధిమంతులు, బద్ధకము లేనివారు, దీక్షగలవారు పవిత్రులు అగునట్టి సహాయులుండవలెను. (83) మరియు వారు సత్కులమునబుట్టినవారు ఇంద్రియనిగ్రహముగలవారుగను, ధర్మజ్ఞులుగను, పాపరహితులుగను, యుండవలెను. కొలువులు, చక్రములు, గొట్టములు, పిడకలు, బొగ్గులు, కట్టెలు. (84) ఊదుకొను గొట్టములు, ఇనుప పాత్రలు, దొప్పలు, పులికముగు, బిడములు, మూకుళ్ళు, నానావిధములగు మూసలు (85) ఈ మొదలగు సంభారములన్నిటిని సంపాదించి పిదప రస కర్మ నారంభింపవలెను, సర్వతోభద్ర మంటపము దాని

చుట్టు మాలలు, నీటితో నిండిన పూర్ణకుంభములు ఇవి ఉండవలెను. (86) మంటపమునకు తెల్ల చందనమును పూయవలెను. తెల్ల వస్త్రములతో కప్పవలెను. పంచరత్నములతో అలంకరించి దీపములు అక్షతలు వీటి నుంచవలెను. (87) మంటపమధ్య పీఠమునుంచి దాని పైని మంథాన భైరవాది మునిగణము నుంచి పూజించవలెను. (88) పిదప సంతర్పణభోజనములు చేయవలెను. పిదప సువాసినులను కుమారికలను పూజించి పరమేశ్వరాజ్ఞను కోరవలెను. (89) తమ ఆజ్ఞ ప్రకారము రస సాధనను జేసెదను గాన ఆజ్ఞను అనుగ్రహింపుడు అని ఆజ్ఞనుకోరవలెను. శుద్ధమైన పాదరసమును ప్రథమమున గ్రహించవలెను. (90) ఆ పాదరసము ద్రవ్యమునకు, రసాయనమునకుగూడ యోగ్యమైనదిగా యుండవలెను. అట్టిరసమును గ్రహించిన పిదప రస కర్మ నారంభింపవలెను. ఆ రసమునకు 21 పర్యాయము పాతన సంస్కారము చేసి దాని సర్వ దోషములను పోగొట్టవలెను. (91) పిదప కఫరిసత్వమును 8 రెట్లు ఆ రసమందు జీర్ణింపజేయవలెను. పిదప కృష్ణాభ్రక సత్వమును సమభాగముగా రసమందు జీర్ణింపజేయవలెను. (92) పిదప సమభాగముగా గంధకమునుబెట్టి సోమానల యంత్రమున జారణ చేయవలెను. పిదప ఉక్కు, రాగి, సీసము, వీటిని సమభాగములుగా కలిపి, కరగించి పైరసమునకు చారణ చేయవలెను. (93) పిదప ఊష్మ యంత్రము (స్వేదన యంత్రము) లో జారణ చేయవలెను. పిదప స్వర్ణమును చారణ చేయవలెను. (94) గోకర్ణ కృష్ణమంజరి అను రెండు దివ్యౌషధులు గలవు రెండు దొరకనిచో యథాలాభముగా గ్రహించవలెను. (95) కొండమీదగాని, భూభాగమందుగాని, యెచట యీ ఓషధులు కనబడునో అచటనే ఆ యోషధి కాయలు కాచు వరకు నిరీక్షించవలెను. (96) పిదప అచట నుండి ఆ ఓషధిని యత్నపూర్వకముగా దృశ్యమంత్రమనెడి చెప్పబోవు మంత్రమును 7 పర్యాయములు జపించుచూ గ్రహించవలెను. మంత్రార్థము :-

అమృతమందు బుట్టిన ఓ మహౌషధీ! నీకు నమస్కారము నీవు నా బలమును, వీర్యమును పెంపొందించుదానవు. (97) గాన నాకు బలమును, పరాక్రమమును పెంపొందించుము. నా పాపములను దూరముగా బోగొట్టుము. పంచ సాంఖ్యమనెడి యే చేతితో బ్రహ్మ, విష్ణువు నిన్ను త్రవ్విరో ఆ చేతితో నేను నిన్ను త్రవ్వుచుంటిని. ఓ సురేశ్వరి! నీవు తొలగిపోవలదు. పతనము నొందవలదు. నిలువబడుము. (98) (99) నా పనిని సాధించి స్వర్గమునకు బొమ్ము. (అని మంత్రార్థము) (100) ఈ దివ్యౌషధులను ఆదివారమునాడు అనగా పుష్యమీ నక్షత్రముతో గూడిన ఆదివారమునాడు త్రవ్వి నీడ నెండించి, ఇప్పకట్టెలతో భస్మకాకుండునట్లు అనగా బొగ్గు యగునట్లు కాల్చవలెను. (101) ఫలములతో కూడిన ఆ దివ్యౌషధి (అనగా కాయలు కాయని ఓషధి పనికిరాదని భావము) మృత్యువును దరిద్రమును గూడ నశింపజేయును. ఇట్లు దగ్ధమైన ఓషధి పాదరసము బంగారము అను వాటిని స్వేదనయంత్రములో బెట్టి (102) లేక బిడముతో గలిపి జారణ చేయవలెను. పైన నిప్పు. క్రింద నీరు మధ్య పాదరసముండునట్లు జేసి (ఇట్లు జేసినదే సోమానల యంత్రమనబడును.) జారణ చేయవలెను. (103). బంగారమును రసమందు పై జెప్పిన సోమానల యంత్ర సాధనముతో పలుమార్లు అగ్నిని ప్రజ్వలింపజేయుచూ 4 రోజుల వరకు జారణచేయవలెను. (104) పిదప తీసి యంత్రమును విప్పి రసమును నిర్మలమగునట్లు వేడి నీటితో కడుగవలెను. పిదప ఉమ్మెత్తాకులు, అవిశాకులు, పసుపు, కామంచి కూర. (105) వీటిని సమముగా గ్రహించి పై జెప్పిన పాదరసమును చేర్చి పులికడుగుతో 7 రోజులు మర్దించి (106) పిదప దివ్యౌషధి బలముచేత బంధింపవలెను. కోడిగ్రుడ్డువలె తయారగును. దానిని

మర్దించి (107) మోదుగు పువ్వు రసముతో 4 పుటములు యెర్ర చాలుకచెట్టు రసముతో 4 పుటములు (108) నల్లనావిలిరసముతో 4 పుటములు పుష్కరమూల కషాయముతో 4 పుటములు, (109) మాదీఫల రసముతో ఒక పుటము పెట్టవలెను. ఇట్లు చేసిన సిద్ధ రసమగును. పిదప దానితో రాగిని వేధించవలెను. (110) ఈ క్రమమును గుర్తించి రసకర్మను జేయుము. యెనుబది రెట్లు సీసమును యీ సిద్ధ రసము వేధించును. అనగా బంగారముగా జేయును.

## కర్తరీ రసబంధము

శ్లో॥ అథాతస్సంప్రవక్ష్యామి కర్తరీరసబంధనం ।
ఉపరత్నాని సంగృహ్య భూమిశైలలతోద్భవం ॥ 111

రసకాదిషు సంయుక్త కర్తరీ రసబంధనం ।
ఏతాని సమభాగాని కపిమూత్రేణ భావయేత్ ॥ 112

హేమద్వాదశ భాగాశ్చషడ్భాగాశ్చపలస్య చ ।
చతుఃస్పష్టి రసేంద్రస్యఏకీకృత్య విమర్దయేత్ ॥ 113

గోస్తనాకారమూషాయాం అంధ్రయిత్వా పుటేద్బుధః ।
తత్తస్య కుసుమైశ్చైవ చపలంచ పుటేద్బుధః ॥ 114

అహరేహాని సంప్రాప్తే ధామయిత్వాతు స్ఫోటయేత్ ।
శుద్ధ స్ఫటిక సంకాశః సుబద్ధో దృశ్యతే రసః ॥ 115

పశ్చాత్ప్రకటమూషాయాం సమావర్తంతు కారయేత్ ।
జీర్ణే జీర్ణే చ దాతవ్యం అజీర్ణేనైవ దాపయేత్ ॥ 116

చతుర్వింశ గుణం హేమం సూతకం గ్రసతేయదా ।
స్వమాంసభక్షణం కుర్యాత్ పునరన్యేతు సూతకే ॥ 117

ఆరుష్కముత్పలి సూర్యపత్రం భువనోద్భవం ।
శితాగ్ని సంస్థితాం వ్యాప్తే పంచమీ భూవిదారిణీ ॥ 118

ఏతైకస్స్వైవ మధ్యస్థం స్థాపితవ్యం దినత్రయం ।
భూమాంకుతేన యంత్రేణ పాతితవ్యం ప్రయత్నతః ॥ 119

విశుద్ధం తం విజానీయాత్ చక్రస్వేదేన స్వేదయేత్ ।
రాజీ పేషవపుశ్చైవ చైత్యేస్యూరాభ్యాలయేసు చ ॥ 120

మేళయేచ్ఛ శియోగేన వేదాంఘ్రి పర్వతోచనైః ।
పతత్సర్వం రసేనైవ పేషయిత్వా రసస్య చ ॥ 121

అధోర్ధ్వే నతుదాతవ్యం అగ్నిస్థో ప్రియతే రసః ।
కుక్కుటాండవిభంపూరాతం చూర్ణయిత్వా విచక్షణః ॥ 122

పూర్వమేవ విధానేన పక్వం వై షోడశైః పుటైః ।
సిద్ధంతంచ విజానీయాత్ వేధీ పంచ శతేషు చ ॥ 123

ద్విగుణీయ దికర్తవ్యం పూర్వ సంస్కారముత్తమం ।
త్రిగుణం చ భవేద్బంధః క్రమక్రమేణ యోజితః ॥ 124

కురుకర్మ యథాన్యాయం సిద్ధం భవతి తద్రసః ।
జారితో మారితశ్చైవ పునర్జారితమారితః ॥ 125
దశ సంక్రాంతి నిష్కాంతః కోటివేధీభవేద్రసః ॥

111. టీక :- ఇటు పిమ్మట కర్తరీ సంబంధమును జెప్పు చున్నాను. భూమి, పర్వతము, లతలు వీటియందు బుట్టెడి ఉపరసగణమును (112) కఫరి మొదలగు వానితో కలిపిచేయు క్రియకు కర్తరీ రసబంధనమనియెదరు. ఈ వస్తువులను సమభాగములుగా గ్రహించి, కోతిమూత్రముతో భావన చేయవలయును. (113) 12 భాగములు బంగారము, 6 భాగములు చపలము, 4 భాగములు సృష్టిత్రయముతో గూడిన పాదరసము వీటిని కలిపి మర్దించి (114) గోస్తనాకారమూసలో బెట్టి మూత మూసి పుటము బెట్టవలెను. ఇందలి చపలము ప్రథమములో సృష్టిత్రయముతో సంస్కరింపబడి యుండవలెను. (115) పై జెప్పిన బంగారు మొదలగు వాటి పుటమును మరునాడు కొలిమిలో బెట్టి యూది పిదప పుటమును

విప్పి చూచినచో నిర్మలమగు స్ఫటికముసంటిబద్ధరసము గానవచ్చును. (116) పిదప ప్రకటమూసలో కరగించవలెను. పెట్టిన బంగారు జీర్ణముకాగానే తిరుగా బంగారమును బెట్టుచుండవలెను. జీర్ణము కానిచో పెట్టరాదు. (117) 24 రెట్లు బంగారము పాదరసముందెప్పుడు జీర్ణమగునో అప్పుడది స్వమాంసభక్షణము చేయును. అనగా దానిని సేవించిన సాధకుని శరీర గత మగు మాంసమును (ఇచట మాంస పదము మాంసాది ధాతువులనుపలక్షకము.) తిని వేసి క్రొత్త ధాతువులను బుట్టించునని భావము. అట్లు కాని యితర యోగములు అనగా యోగగణము శతాది వేధకరమగు సూతము కలది మాత్రముగా యుండును. (118) అనుష్కము ఉత్పలీ – సూర్య నక్షత్రము. భువనోద్భవము భూవిదారిణి అను నీ 5 ఓషధులున్నూ శీతాగ్ని (అనగా కోల్డ్ ప్రాసెస్) గలవి. అనగా స్వల్పోష్ణతయందు అనగా సుమారు 300 డిగ్రీల వేడిమియందు, 1500 డిగ్రీల వేడిమి యందు కరుగదగిన ఇనుము, 200% డిగ్రీలకు కరుగదగిన ప్లాటినము మున్నగు ధాతువులను కరగించు శక్తి శీతాగ్ని శక్తి యనబడును. దీనిని ఆంగ్ల రసాయనిక శాస్త్రవేత్తలు కోల్డ్ప్రాసెస్ (Cold process) అందురు. (119) పై జెప్పిన ఓషధులైదింటిలో ప్రతిదానియందున్ను మూడేసి రోజుల చొప్పున స్వర్ణజారిత రసము నుంచవలెను. పిదప ఘూమయంత్రములో పాతన సంస్కారమును చేయవలెను. (120) పిదప చక్రయంత్రములో స్వేదనము చేయవలెను. ఇదియు రాశివపుస్సు, (బంగారము) వేధవపుస్సు (రాగి) వెండి వీటిని 4, 4, 5, 2 అనెడి భాగములలో క్రమముగా గ్రహించి చివరమూలని బౌద్ధాలయమున గాని, సూర్యదేవాలయమున గాని, అనుష్కము మున్నగు వాని రసములతో మర్దించి ఆ కల్కమును మొదటిదగు రసమునకు (121 122) కవచమిచ్చి యంత్రమునందుంచి పాకము జేసినచో రసము స్మృతి నొందును. కోటిగుణప్రవర్తి నగును. దానిని చూర్ణించి

(123) పూర్వప్రకారముగా (107. వ. శ్లోకమందు జెప్పిన మోదుగ పువ్వు మొ॥ వానితో) 16 పుటములు పెట్టినచో సిద్ధరసమగును. ఇయ్యది 500 రెట్లు రాగిని వేధించును. (124) ఈసంస్కారము నేరసము నకు రెట్టింపుగా చేసినచో మిక్కిలి శ్రేష్ఠమైన సిద్ధరసమగును. మూడు రెట్లుచేసినచో దృఢబద్ధమగును. క్రమ క్రమముగా స్వర్ణాదులను జారణ చేయవలెను. (125) ఇట్లు యథాశాస్త్రముగా జేసినచో రసము సిద్ధమగును. జారణ చేసి పిదప మారణజేసి ఆ వెనుక తిరుగా జారణజేసి తరువాత తిరుగామారణచేయవలెను. (126) ఇట్లు 10సార్లు చేసినచో ఆరసము కోటివేధి యగును.

రత్నఘోష ఉవాచ ॥
శ్లో॥ సాధయిత్వా ప్రయత్నేన కోటివేధి మహారసం ॥ 126
శరీరేణ వినా ఏవసర్వం భవతి నిష్ఫలం ॥

126. టీ:- రత్నఘోషుడు చెప్పుచున్నాడు :- కోటివేధి రసమును బహుప్రయత్నముతో సాధించినను శరీరము లేనిచో సర్వమూ నిష్ఫలమేగదా! అని పలికెను.

## అభ్రకరసాయనం

నాగార్జున ఉవాచ ॥
శ్లో॥ కథయామి న సందేహో మార్కండేన యథాకృతం ॥ 127
దీర్ఘాయుష్కారకం భూమౌ రససిద్ధౌ రసాయనే ॥
శతపల మభయానాం పక్వధాత్ర్యాః స్తథైవ క్వథితజల శతాంశే
భాగముష్ణావశేషం ।
ఘృతమధు శత సంఖ్యాత్ర్యాహ్నిక ప్రాంతం దశాంశైః రసవరదళ సిద్ధం
లోహచూర్ణం మృతంచ ॥ 128
త్రికటుక సమమాత్రం కాంతశృంగం విడంగం రసపసిత సుభావ్యం
తండులైర్ద్విపల్లకాంశైః ।
అహిమకరకటకల్కం లోహపాత్రస్థ మాసంప్రతిదినమను శుద్ధః
కల్కమేవ వరిష్ఠం ॥ 129

విశ్రాంతి శయనకాలే వామనేత్రాంగసేపి ఘన నిబిడ సుసంధిర్మత్త
మాతంగ దర్పః ।
విగత సకలదోషః సర్వదిగ్విప్రచక్షుః మదన ఇవసుకాంతిః
కామినీనాం ప్రియశ్చ ॥ 130
జలద ఇవ పుష్మాన్ కుంచితాశ్చాగ్ర కేశాః సురగజ ఇవశుద్ధః
సత్కవిశ్చిత్రకారీ ।
వృషభ సమగతిశ్చైవ మేఘగంభీర ఘోషః సురగజ ఇవలోకే
శత్రుహంతాసు నిత్యం ॥ 131

127. టీ :- నాగార్జునుడు చెప్పుచున్నాడు :- మార్కండేయులు చేసిన రసాయన విధిని చెప్పుచున్నాడు. (128) ఇది దీర్ఘాయుష్యము నిచ్చును. ఈ విధానము రససిద్ధిని, రసాయనమును గూడ సాధించును. నూరుఫలములు బాగుగాపండిన కరక్కాయలు, నూరు ఫలములు బాగుగాపండిన ఉసిరికాయలు, వీటిని 8 వందల రెట్లనీటిలో వేసి యెనిమిదవవంతు మిగులునట్లు కషాయమునుకాచి 100 ఫలములు నెయ్యి, 100 ఫలములు తేనె కలిపి పదవ వంతు చొప్పున వ్యోషము (శొంఠి, పిప్పలి, మిరియాలు), చిత్రమూలము, పాదరసముతో 10 పుటములుబెట్టి సిద్ధముచేయబడిన లోహభస్మము. (129) శిలాజితు, అభ్రక భస్మము, కాంతభస్మ, గుంటకలగర చూర్ణము, వాయువిడంగ చూర్ణము, సిద్ధరసభస్మము, చిర్రికూర చూర్ణము, మారేడు చూర్ణము, తానికాయల చూర్ణము, నాగభస్మ, మరకత భస్మ, వీటినిచేర్చి చేసినకల్కమును ఇనుపపాత్రలో ఒకమాసము వుంచి పిదప సాధకుడు తనశరీరమును శోధనాదులతో శుద్ధిజేసికొని పైజెప్పిన శ్రేష్టమైనకల్కమును (130) రాత్రి పరుండబోవునపుడు సేవించవలెను. ఇట్లుచేసినచో వాడు స్త్రీసంభోగమందు మంచిశక్తి గలవాడుగను, దట్టమైన శరీరసంధులు గలవాడుగను, మదపుటేనుగ వలె దర్పముగలవాడుగను, సర్వదోషశూన్యుడుగను, సర్వదిక్కుల యందు సంచరించు శక్తిగలవాడుగను, స్త్రీలకు ప్రియుడుగను (130) నీలమేఘ కాంతిగల శరీరముగలవాడుగను, ఉంగరములవలె చుట్టుకొ

సిన ముంగురులు గలవాఁడుగను, ఐరావతమువలె తేజశ్శాలిగను, సుంచికవిత్వము గలవాఁడుగను, విచిత్రకార్యములను చేయువాఁడుగను, వృషభగతి గలవాఁడుగను, మేఘములవంటి గంభీరధ్వని గలవాఁడుగను, సురగజమువలె బలాఢ్యుఁడుగను యుండును.

## గోలబంధనము

శ్లో॥ పునరన్యత్ప్రవక్ష్యామి గోలబంధనముత్తమం ।
యేనభక్షిత మాత్రేణ నరః స్యాదజరామరః ॥ 132

గంధాభ్రకాంత సహితం భాసురత్నాది కాంచనం ।
సమజీర్ణం రసేంద్రస్యబంధం కృత్వాతు గోలకం ॥ 133

రసేంద్రః పంచలోహాని సమభాగాని మేళయేత్ ।
సప్తపంచోత్త రాశ్చైవ యవాస్తు గోలకస్యచ ॥ 134

అయోపియద్ధేమ శశిప్రభాకరం కరంచితం సూతకజాతగోలకం ।
నరస్యచతుష్టమిదం రసాయనం రసాయనం చాపురతాప్రదాయకం ॥ 135

సుగంధ లేపతాంబూలం కర్పూరం కుంకుమాగరు ।
శ్రీఖండం మృగనాభిచ్ప కంకోలం జాతికా ఫలం ॥ 136

సుగంధినీచ వస్త్రవ్యాణి ఖావపానాది కానిచ ।
ముక్తిస్థానాని సర్వాణి క్రమేణైవ రసస్యచ ॥ 137

యస్యాఃకుంచిత కేశాశ్చ శ్యామా వాపద్మలోచనా ।
విస్తీర్ణంజఘనం యస్యాః సంకీర్ణం హృదయంభవేత్ ॥ 138

కృష్ణపక్షే భవేద్యస్యాః యువత్యాః పుష్పదర్శనం ।
కాకినీ సాసమాఖ్యాతా ఉత్తమా వరసాయనే ॥ 139

ఆలింగనేచ వక్తవ్యే దర్శనేచ సుశోభనా ।
మైథునే మర్దనేచైవ సుహాసా వామలోచనా ॥ 140

132. టీ:- గోలబంధనమనెడి వేరొక యోగమును చెప్పు చుంటిని. దీనిని భక్షించిన మాత్రమున మనుజుడు జరామృత్యువులు లేని వాఁడగును. (133) అది యెట్టిదనః- గంధకము, అభ్రకము, కాంతము, రాగి, రత్నములు, బంగారము వీటిని సమంజీర్ణింపచేసిన

రసమును బద్ధముచేసి గోళముగా జేయవలెను. (134) యెట్లనః- పై ప్రకారము బద్ధరసము, పంచలోహములు (బంగారము, వెండి, రాగి, ఇనుము, సీసము) వీటిని సమ భాగములుగా కలిపిచేసెడి గోళకము యొక్క పరిమాణము 7 యవలుగాని, 12 యవలుగాని తూకముండ వలెను. (135) పై ప్రకారము సిద్ధరసముతో తయారైన గోళక మందలి ఇనుమున్ను, బంగారు, వెండి, రాగి, అనుసవియున్ను, కరంచితములై అనగా బాగుగా వొప్పిదము గలవై మనుజుని నేత్రమందు కలికముగా వేయబడి రసాయన మగును. సేవించినను అమరత్వము నిచ్చెడి రసాయనమగును. (136) అత్తరువులు, మంచిగంధలేపము, తాంబూలము, కర్పూరము, కుంకుమ పువ్వు, కృష్ణాగరు, శ్రీచందనము, కస్తూరి, తక్కోలపుట్లు, జాజికాయ (137) ఇట్టి సుగంధ ద్రవ్యములు, ఖానము (అనగా భోజ్య ద్రవ్యము), పానీయ ద్రవ్యము మొదలగునవన్నియు, క్రమముగా ముక్తి స్థానములగును. అనగా శరీరము చిరస్థాయి యగుటచే యీ భోగములుగూడ చిరస్థాయులై ముక్తియందలి ఆనందముతో తుల్యమైన ఆనందము నిచ్చునవిగా నుండునని భావము. (138) మరియు రసాయన సాధనములలో కాకిని యనెడి యువతి ముఖ్యసాధనము. గాన దాని లక్షణములను జెప్పుచున్నాడు. ఉంగరముల జుట్టు గలదై, వయసు మీరినను యవ్వనవంతురాలువలె యుండునట్టిన్ని, పద్మదళములవంటి నేత్రములు గలిగి నట్టిన్ని. విశాలమైన జఘనభాగము గలిగినట్టిన్ని, స్తనములచే నిండిన యురోదేశము గలిగి నట్టిన్ని, (139) కృష్ణపక్షమున రజోదర్శనము గలిగినట్టిన్ని, 'స్త్రీ' కాకిని యనబడును. అట్టి యువతి రసాయన క్రియలలో మిక్కిలి యుత్తమమైనది. (140) ఆలింగనము, దర్శనము, మైథునము, మర్దనాది క్రియలందు గూడా సౌందర్యవంతురాలగు ఆ కాకిని యనెడి యువతి శ్రేష్ఠమైనది.

# గోలబంధరససేవాఫలము

వల్మీకం ముఖరోగంచ చక్షుః శ్రోత్రాది రుక్తథా ।
కఫ పిత్తాని వైర్యుక్తాః స్వభావ గుణదూషితాః ॥ 141
ఉదుంబరంచ చిత్రంచ ప్రసుప్తంచ జలోదరం ॥
గ్రహణ్యర్శస్తథాగుల్మం గండమాలాఽశివాస్తథా ॥ 142
ఏతైస్సర్వైర్వినిర్ముక్తో వలి పలిత వర్జితః ।
శతాని త్రీణి వర్షాణాం జీవేచ్ఛ హరివిక్రమః ॥ 143
ధృతపూగం ముఖేయస్యగుణాసముదాహృతం ।
అథషోడశ పూర్ణానిగోలకాని సురోత్తమే ॥ 144
ధృతాని ముఖమధ్యేషు తేషువక్ష్యామి యేగుణాః ।
నాసాభిద్యతి శస్త్రైశ్చ పావకేన నదహ్యతే ॥ 145
వాయువేగో మహాతేజాః శక్రతుల్యో మహాయశాః ।
త్రైలోక్యేచ మనోహారీ కామదేవ సమప్రభః ॥ 146
ఇచ్ఛయాజాయతే దృశ్యో ఇచ్ఛయాంగే గతిర్భవేత్ ।
తస్యస్పర్శన మాత్రేణ సర్వలోహాని కాంచనం ॥ 147
నిష్ఫలా అభిచారాఃస్యుః జీవేచ్చంద్రార్క తారకం ॥ 148

141. టీ:- ఈరససేవ చేయువాడు వల్మీకమనెడి పుట్టవ్రణము, ఆస్యపాకము మొదలగు ముఖరోగములు, తిమిరాది నేత్రరోగములు, కర్ణరోగములు, కఫ పిత్త వాతములతోగూడి నట్టిన్ని స్వభావము చేతనే దుర్గుణములు గల యితరరోగములు (142) ఉదుంబర, చిత్ర ప్రసుప్తము మొదలగు కుష్ఠరోగములు, జలోదరము, గ్రహణి, అర్శో రోగము, గుల్మము, గండమాలలు, అమంగళ కరములగు యితర రోగములు (143) ఈ మొదలగు సమస్త రోగములతో విముక్తుడై, శరీరము ముడుతలు పడుట, తల వెంట్రుకలు నెరియుట మొదలగు దోషములు లేనివాడై 300 సంవత్సరములకాలము సుఖముగా జీవించును. సింహ పరాక్రమములు గలవాడుగానుండును. (144) ఈగోళ బంధరస గుటికల గుంపును ముఖమందు ధరించి యుండుటకు గుణా

యగున మని యుండును. ఓ పార్వతీ! ఆ రసగుళికలను (145) ముఖ మందు ధరించుటచే గల్గెడి గుణములను జెప్పెద వినుము. ఈ గోళకమును ధరించిన సిద్ధుడు కత్తులచే నరుకబడడు. అగ్నిచే తగులబడడు. (146) వాయువేగము గలవాడుగ నుండును. గొప్ప తేజశ్శాలిగాను, ఇంద్రునితో తుల్యమగు పరాక్రమము గలవాడుగను, గొప్ప యశశ్శాలిగాను, ముల్లోకముల యందును మన్మథుని వలె సుందర దేహమును గలవాడుగను యుండును. (147) తనకోరికను బట్టి ప్రాణులకు కనబడుచుండును. తనయిచ్ఛ చేతనే ఆకాశమున గతిగలవాడగును. వానిని తాకిన మాత్రమున సర్వ లోహములు బంగారమగును. (148) వానిపై చేయబడెడి అభిచారములు (ప్రయోగములు చెడుపు చిల్లంగి మున్నగునవి) కుంఠితములగును. అనగా నిర్వీర్యములగును. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు ఉన్నంత కాలము జీవించును.

## సూతకాలాంతకబంధము

పునరన్యం ప్రవక్ష్యామి బంధం సురవరార్చితం ।
సూతకాలాంతకం బంధయదుక్తం పరమేష్ఠినా ॥ 149
హీనాంగో హ్యధికాంగశ్చ సవ్యాధికః కుబ్జవామనః ।
గతాంఘ్రి పాణినయనః జరాగ్రస్తో జితేంద్రియః ॥ 150
జడశ్చ గద్గదో మూకః గతిహీన స్తథైవచ ।
అంకంకత్రయ నిర్ముక్తో జీవశేషేచ తిష్ఠతి ॥ 151
ఏతద్బంధ ప్రభావేణ సమావర్తో యదాభవేత్ ।
పునరన్యో భవేత్పిండః నాత్ర కార్యావిచారణాం ॥ 152
పంచామృతో మహాయోగః ప్రశోమంథాన భైరవాన్ ।
శ్రీరాతుసారవే దైవపునస్త త్రైవభాషితం ॥ 153
నానేన రహితం కించిత్ త్రైలోక్యే, సచరాచరే ।
పృథివ్యాపః తథాతేజో వాయురాకాశ ఏవచ ॥ 154
కోటవేధిరసం గ్రాహ్యం పిండకోష్ఠ సుసంయుతం ।

వస్త్రైకస్యతు మధ్యస్థం గుటికాంకారయేద్బుధః ॥ 155
గుటికేయం సమాఖ్యాతాపష్టం జీవంచ కేవలం ।
సద్గుణం పిండస్థాల్యాచ్ఛ తామ్రపాత్రం సుశోభనం ॥ 156
ఊర్ధ్వం పురుషమానంతు పురుషార్థే గర్భమండలం ।
చతుర్ముఖం కృతకోష్ఠం తస్యోపరినివేశయేత్ ॥ 157
గోఘృతంచ మహాతైలం సమభాగాని మేలయేత్ ।
పూరయిత్వాకటాహంతు దశదిక్పాలపూజనం ॥ 158
కుమారీః పూజయే తత్రగణ పూజాంగురోస్తథా ।
చతుర్థిదుబలిందద్యాత్ యథోక్త శివభాషితం ॥ 159
ధమనం తత్ర కుర్వతచతుర్దిదు శనైశ్శనైః ।
సుతప్తంచ విజానీయాత్ నిర్ధూమంచ యదాభవేత్ ॥ 160
చంద్రార్కానుగ్రహాన్ ఋతురాశీంశ్చ భువనానిచ ।
నమస్కృత్య గురుందేవ మాత్మానానంతత్ర నిక్షిపేత్ ॥ 161
గుదఘ్నంతం విజానీయాత్ సృష్టిరూపం నియోజయేత్ ।
కలలంచ భవేత్సర్వం పునశ్చాపం వినిక్షిపేత్ ॥ 162
రక్తవర్ణం విజానీయాత్తే జస్తే జాంసియోజయేత్ ।
మాంసపిండం భవేత్తత్ర వాయుంతత్రైవ నిక్షిపేత్ ॥ 163
శ్వేతవర్ణంచ విజానీయాత్ తదాఽఽకాశం వినిక్షిపేత్ ।
భ్రమంతం హేమసంకాశం జీవంతత్రప్రదాపయేత్ ॥ 164
కృత్వా తత్రమహారావం కుంకుమరం సురపూజితం ।
ఉత్తిష్ఠతి నసందేహో పూర్వాహ్ణే భాస్కరో యథా ॥ 165
దివ్యతేజో మహాకాయో దివ్యదృష్టిర్మహాబలః ।
దృశ్యతే భువనం సర్వం ససిద్ధస్సర్వసిద్ధిదః ॥ 166
సప్తసిద్ధేషు యేసిద్ధాః విమానం ప్రేషయంతితే ।
అర్ధయోజన విస్తీర్ణం ఘంటాచామర భూషితం ॥ 167
దీప్తం హేమమయం దివ్యం మణిరత్నైస్సుశోభితం ।
సిద్ధాలయుత కన్యాశ్చసురూపామదవిహ్వలాః ॥ 168
దివ్యాభరణ వస్త్రాణి దివ్యపుష్పాణియానిచ ।
ఆగచ్ఛంతి నసందేహా ఆదేశో దేవ దీయతాం ॥ 169
గృహీత్వా సాధకేంద్రంతు సిద్ధలోకంవ్రజంతి తే ।
దివ్యావిస్నాన పానాని దివ్యానిభువనానిచ ॥ 170
రమతే శతసాహస్రం సిద్ధకన్యామదోన్మదాః ।
కామేన విహ్వలాస్తత్ర మన్మరామదనోత్కటాః ॥ 171

తస్మిన్న కార్ణవేషో రెనష్టే స్థావరజంగమే ।
దేవాయత్ర విపీయంతె నసిద్ధస్తు లీయతే ॥ 172

149. టీ దేవపూజ్యమైనట్టిన్ని సూత కాలాంతక మనెడి పేరుగలిగినట్టిన్ని బ్రహ్మదేవునిచే జెప్పబడిన వేరొక బంధమును జెప్పు చుంటిని. (150) అంగహీనుడు, అధికాంగములు కలవాడు, రోగ పీడితుడు, మొలగుజ్జువాడు, పొట్టివాడు, కాళ్ళుచేతులు లేనివాడు, కండ్లులేనివాడు, ముసలివాడు, ఇంద్రియ నిగ్రహము లేనివాడు, (151) జడుడు, గద్గదస్వరముగలవాడు, మూగవాడు, కుంటివాడు, బాల్యావస్థలు పోయి కేవలము ప్రాణములు మాత్రము గలవాడు, (152) ఈ జెప్పిన అంగహీనాదులందరు ఈ జెప్పబోవు రసబంధ ప్రభావముచే ఎపుడు కరిగి ముద్దయగుదురో యప్పుడు తిరుగా క్రొత్త పిండము గలవారుగా తయారగుదురు. సందియము లేదు. (153) 5 అమృతములయోగముతో గూడిన ఈమహారసబంధము మంథానంద భైరవునివలన వినవచ్చినది. ఆ మంథాన భైరవ తంత్రమందే వీరాక్ష సారవుడను వానిచే నిర్వచింప బడినది. (154) ఈ పంచామృత సంబంధములేని వస్తువేదియు ముల్లోకములలో కానరాదు. పంచామృతములనగా పృథివ్యాధి పంచమహాభూతము లనునవియే (155) కోటి వేధ చేసెడి శక్తి గల రసముచే గ్రహింపబడినవై పిండకోష్టములో గూడియుండునవి. పుద్గల మధ్యమున జీవకణముండురీతిని (న్యూక్లియస్ మధ్య న్యూక్లియోల్ వుండురీతిని (ప్రతిమహాభూతకోష్టమధ్యను కోటి వేధిరసము ఆ భూతశక్తిని తాను గ్రహించి కేంద్రీకరించి యుండినచో ఆట్టిరస గుటిక ఆ భూతమునకు సంబంధించిన అమృత మనబడును. ఇట్లుపంచ మహా భూతములవలన పంచామృతములను సాధించవలెను. (156) ఆరవదగు గుటికను నైప్రకారనే జీవపదార్థముతో సాధించ వలెను.

( ఈ అమృతగుటికా సాధనపద్ధతి శ్రీ మహాపతిథియుకీలో పాటస్సిని వెంబడి మార్గము ననుసరించుమని గమనించవలెను. )

పిదప పురుష ప్రమాణమునకు 6 రెట్లు వైశాల్యముగల రాగి కటాహమును చేయించవలెను. (157) ఈ కటాహముయొక్క ఎత్తు నిలువు ప్రమాణముండవలెను. అర్థనిలువు వెడల్పు యుండవలెను. 4 ముఖములు గల కోష్ఠమును (పొయ్యిని) తయారుచేసి దానిమీద ఈ రాగి కటాహము నుంచవలెను. (158) పిదప ఆవు నెయ్యి, మహాతైలము వీటిని సమ భాగములుగా కలిపి ఆ కటాహమందు అర్థాధికముగా బోయవలెను. దశ దిక్పాలకులను పూజించవలెను. (159) కన్యకలు, గణపతి, గురువు వీరలను పూజించవలెను. తంత్రములో ఈశ్వరుడు చెప్పిన రీతిని 4 దిక్కుల యందున్న బలుల నివ్వవలెను. (160) పిదప కోష్ఠము క్రింద అగ్నినుంచి మెల్ల మెల్లగా నలుదెసలను యూదవలెను, కటాహమందలి తైలము బాగుగా కాగి పొగ లేకుండునట్లు యుండు సమయమును గమనించి (161) చంద్రుడు, సూర్యుడు, వీరిని వరస ననుసరించి యుండెడి కుజాదిగ్రహములకు, నక్షత్రములు, రాసులు, భువనములు యీ మొదలగు వాటినిగూడ నమస్కరించి గురువును, ఇష్టదేవతనుగూడ నమస్కరించి శరీరమును (అనగా ఎవనిని తిరుగా పుట్టింప తలచెనో అట్టివాని శరీరమును) ఆ తైలమందు ప్రవేశ పెట్టవలయును. (162) అపుడది గుదఘ్నమగును.

( ఇది ఇంతటితో చల్లార్చబడినచో మోవియా అనియు మహా మాయమనియు అనబ[illegible]ను. )

ఆ గుదఘ్నమందు సృష్టి రూపమగు అమృతమును

( అనగా పృథ్వీ భూతముతో తయారుచేయబడిన అమృతమును )

చేర్చవలెను. అపుడది అంతయు గలిసి కలలముగా తయారగును. అట్లు కలకల మగుటను గమనించి దానియందు జలభూతముతో తయారు చేయబడిన అమృతమును

( రస గుటికా రూపమగు అమృతమును )

విడువవలెను. (163) అపుడది ఎఱ్ఱని వర్ణము గలదగును. అట్లగు టను గమనించి దానియందు అగ్నిభూత జనితమగు అమృత గుటికను విడువవలెను. అపుడది మాంస పిండముగా తయారగును. దాని యందు వాయుభూతజనిత అమృత గుటికను విడువవలెను. (164) అపుడది అంతయు కలిసి తెల్లని వర్ణముగలదిగా నగును. అట్లగుటను గమనించి దానియందు ఆకాశ భూతజనితమగు అమృత గుటికను విడువవలయును. అపుడది అంతయు గిరగిర తిరుగ నారంభించి బంగారు వర్ణముగలదగును. ఆ సమయమును గుర్తించి ఆరవదగు జీవగుటికను దానియందిడవలెను. (165) అపుడది గొప్పదగు కుసుకురు ధ్వనిని జేయును. అది దేవ పూజ్యమగు పదార్థమగును. దానినుండి ఉదయాదిత్యునివలె తేజోవంతుడగు పురుషుడు బుట్టును. (166) వాడు దివ్య తేజస్సు, గొప్ప శరీరము, దివ్యమైన దృష్టి, గొప్ప బలముగలవాడై సర్వజగత్తును జూచెడి గొప్ప సిద్ధుడగును. వాడు సర్వప్రాణులకు సకల కామములను దీర్చువాడగును. (167) జన్మ సిద్ధులు, సాధ్య సిద్ధులు మొదలగు సప్త సిద్ధులతో గణింప బడెడి సిద్ధులు వీనికొరకు విమానమును బంపుదురు, ఆ విమానము అర్థయోజనము (2 క్రోసులు) విస్తారము గలదిగను, ఘంటలు, చామరములు వీటితో అలంకరింపబడినదిగను. (168) ప్రకాశ వంతముగను, బంగారు వికారమైనది గను, దివ్యమైనది గను, రత్నములతో గూడినది గను, సుందరులై మదముతో గూడిన పదివేల సిద్ధకన్యలు గలదిగను. (169) దివ్యమైన ఆభరణములు, వస్త్రములు, పుష్పములు గలదిగను యుండును. ఆ సిద్ధ కన్యకలు యీ సిద్ధుని కడుకువచ్చి ఓ దేవ! ఆజ్ఞనిమ్ము, యేమిశెలవు? అని పల్కెదరు. (170) పిదప యీ సిద్ధుని చేబట్టి తీసుకొని సిద్ధలోకమున కేగెదరు. అచట దివ్యమగు స్నానము, పానము, విహార భూములు గలవు. (171) అచట ఆ సిద్ధుడు లక్షమంది సిద్ధ కన్యలతో క్రీడించగలడు. ఆ సిద్ధకన్యలచట మదో

స్వతంత్రులుగను, కాములుగను యుందురు. (172) ఆ సిద్ధుడచట ప్రపంచ మంతయు లయమయి దేవతలుగూడ లయమగువరకు అనగా మహాప్రళయమువరకు జీవించి సమస్త భోగముల ననుభవించి దేవతలతో పాటు లయమగును.

మూ. రత్నఘోష ఉవాచ.

శ్లో॥ సూత కాలాంతకం బంధం యథాకర్తుం నశక్యతే ।
అనే నైవ శరీరేణ కథం సిద్ధిర్భవిష్యతి 173

టీ :- (173) రత్నఘోషుడు చెప్పుచున్నాడు. 'సూతకాలాంతక బంధముచేయ శక్యముకానిచో ఈ శరీరముతోనే ఎట్లు సిద్ధి గలుగునో చెప్పుము ?"

# ఖేచర బంధ యోగ్యత

మూ॥ నాగార్జున ఉవాచ.

శ్లో॥ పునరన్యత్ప్రవక్ష్యామి ఖేచరం బంధ ముత్తమం ।
తేనభక్షిత మాత్రేణ సురసామాన్యతా భవేత్ ॥ 174

యేనైవవింధతే తారం నాగెశుల్బాయసెసితె ।
తదా తస్యప్రకర్తవ్యంరత్న సంస్కార ముత్తమం ॥ 175

174. టీ : - నాగార్జునుడు చెప్పుచున్నాడు:- తిరుగా వేరొక రసబంధమును జెప్పుచున్నాను. దానిని ఖేచర బంధమందురు. ఈ ఖేచర బద్ధరసమును తినిన మాత్రమున మనుజుడు దేవత్వము నొందును. (175) ఇట్టి ఖేచరబద్ధరసమును తయారుచేయుటకు; ప్రథమమున పాదరసము, వెండి, సీసము, రాగి, ఇనుము, తగరము వీటిని వేధించెడు శక్తిగలదిగ నుండవలెను. అట్టిపాదరసమునకు రత్నములతో సంస్కారము చేసినచో ఖేచరబద్ధరసమగును.

# అష్టరత్నములు

శ్లో॥ ఇంద్రనీలం మహానీలం మాణిక్యం మౌక్తికం తథా ।
పద్మరాగం తథావజ్రం మరక్తముక్త మష్టమం ॥ 176

176. టీ :- ఇంద్రనీలము - సింహళ దేశమందుబుట్టిన ఇంద్రనీలము, మాణిక్యము, ముత్యపు చిప్పనుబుట్టిన మంచి ముత్యము, పద్మమువంటి కాంతిగల మాణిక్యము, వజ్రము, మరకతము, పాము, చేప మొదలగు వానియందు బుట్టిన మంచి ముత్యము, అనునది అష్టరత్నము లనబడును.

# రత్నరాగజారణము

శ్లో॥ అథాతస్సంప్రవక్ష్యామి రత్న రాగస్యజారణం ।
పుష్పకాసీస కంగ్రాహ్యం అపూర్వ మల సంయుతం ॥ 177
శశిపూర్వం విశాలాఖ్యం పూజ యిత్వాఘుపాచయేత్ ।
అనేనబిడయోగేన హెమ్నా వజ్రస్యజారణం ॥ 178
తేజో మయాని లోహాని దహేద్వైభూతవహ్నినా ।
మరీచి సూతపుత్రస్యకంచుకిన్యాస్తు యత్నయః ॥ 179
తచ్ఛతస్యదినే గ్రాహ్యంతచ్చూర్ణంతే సభావయేత్ ।
పాదేన తస్యదాతవ్యం రసమూర్ధ్ని శిఖోద్భవం ॥ 180
అస్యచూర్ణం బిడం శ్రేష్టం సర్వరత్నస్యమేళకం ।
జారయేత్పూర్వ యోగేన మణిరాగస్య జారణం ॥ 181
పూర్వాపరస్య సంయోగాత్ లోకపాలో యదాభవేత్ ।
తదా మూలఫలే గ్రాహ్యేనక్షత్రెయమదైవతే ॥ 182
అస్యచూర్ణ ప్రభావేణ పద్మరాగస్యజారణం ।
వారా రత్నైః సహోద్ధిస్తెంపునః పూర్వేణ చాతకె ॥ 183
శోష యిత్వాకృతం చూర్ణం మహానీలం రసప్లుతం ।
తామ్రమమూలారసెనైవ మర్దయిత్వా పునః పునః ॥ 184
ఇంద్రనీలం మహానీలం మరక్తం కేతకంతథా ।
ఊష్మ యంత్రస్య మధ్యస్థం జారితవ్యం పునః పునః ॥ 185

కాంక్షీయువతెరోర్వ్యగో యదా కాంతె రజస్వలా ।
తస్యాః పుష్కరసెనైవ కార్యాగతా యథోచితా ॥ 176

(177) టీక :- పిదప రత్నములయందలి రాగములు (వర్ణములు) పారదమందు జీర్ణమగు విధానములను చెప్పుచున్నాను. పుష్పకాసీసము (అన్న భేదిభేదము) - సముద్ర ఫేనము. (178) కర్పూరము చేదుపుచ్చ వీటిని పాకముచేసి, చేసిన బిడముతో బంగారము, వజ్రము కూడ జారణమగును. (179) తేజోమయములైన బంగారు, వెండి మొదలగు లోహములను భూతాగ్నితో (భూత వహ్ని = వంట చెఱకుతో తయారైన నిప్పు. దివ్య వహ్ని=విద్యుత్తు) కాల్చి శుద్ధిజేసి జారణ చేయవలెనని పూర్వేణ అన్వయము. మరియు మరువకము, కలబంద, కంచుకికందము, వీటి స్వరసమునుదీసి. (180) వెంటనే వాటి చూర్ణమును ఆస్వరసముతో భావన చేయవలెను. పిదప పాదరసమునకు నాల్గవ వంతు తులసి కల్కమును. (181) పై జెప్పిన చూర్ణమును, పై జెప్పిన బిడమును కవచమివ్వవలెను. అట్లు చేసిన సర్వ రత్నములున్ను కలయును. పూర్వమందు జెప్పిన జారణ విధిగా మణిరాగములను జారణ చేయవలెను. (182) మరియు, పూర్వాపరముయొక్క అనగా పూర్వాషాఢకు అపరమగు అనగా ముందరిదగు మూల నక్షత్రముయొక్క సంయోగమువలన లోకపాలుడు (సూర్యుడు) యే మాసకర్తయగుచున్నాడో ఆ మాసమందు (మార్గశిర మాసమందు) భరణీ నక్షత్రమందు చంద్రుడుండగా ఓషధులయొక్క మూలములను. ఫలములను గ్రహించవలెను. (ఇదియ ఒషధీ గ్రహణకాలము అని భావము) (183) పై జెప్పిన ఓషధీ చూర్ణ ప్రభావముచే పద్మ రాగమణి రసమందు జీర్ణమగును మరియు పై జెప్పిన మరీచ్యాదుల స్వరసముచేత రత్నములతో గూడియున్న పాదరసము చాతకపక్షివంటి దగుచుండగా (అనగా మరీచ్యాదుల స్వరసముతో రత్నయుక్త పాదరసమును భావన చేయవలెనని భావము) (184) బాగుగా ఎండించి చూర్ణం

చేసి దానికి అత్తి పత్రిరసముతో భావన జేయబడిన ఆ రసముతో న తడుపబడిన ఇంద్ర నీలముల చూర్ణమును జేర్చి. (185) స్వేదన యంత్రమందుంచి మొగలి రసముతో పలుమార్లు జారణ జేయవలెను. ఇట్లే నీలమణి, మహానీలమణి, మరకతము వీటిని జారణ చేయవలెను. (186) పిదప యీ జారిత రసమును కాకినీ యనెడి స్త్రీతో కలుపవలెను. అనగా ఆ స్త్రీ రజోవతి యగునపుడు దాని పుష్పముతో పాకము నందించవలెను. పిదప యథోచితముగా భద్ర పరుపవలెను.

## ఖేచరబంధ రససేవాక్రమము - దాని ఫలము

శ్లో॥ క్షేత్రపాలోథనాథ్యక్షః శివోవిష్ణుః ప్రజాపతిః
మార్కండేయో బకోభూత్వాలోక పాలాష్టకైస్సహా ॥ 187
చందనాగరు ధూపైశ్చ పూజయిత్వాప్రయత్నతః ।
నమస్కృత్య గురుం దేవంతతోథ క్షేన్మహారసం ॥ 188
సగోదోహనమాత్రంతు మూర్ఛితస్సాధకేశ్వరః ।
ఉత్తిష్ఠతిన సందేహో త్రినేత్రశ్చతురాననః ॥ 189
గణనాథస్తథాసిద్ధాః యెచాన్యేగణనాయకాః ।
ఆగచ్ఛంతిపురః తస్యసిద్ధ విధ్యాధరాదయః ॥ 190
పశ్యేచ్చ భువనం సర్వం విమానస్థోమహామునిః ।
హారకంకణకేయూరైః కుండలైర్ముకుటైస్తథా ॥ 191
శంఖకాహాళ నిర్ఘోషైరప్సరోగీత నాదిభిః ।
పుష్పమాలాపతాకాభిః కింకిణీరవమండితైః ॥ 192
ఖేచరత్వం వ్రజేచ్ఛీఘ్రం యత్రదేవో మహేశ్వరః ।
కృతాంజలిపుటో భూత్వాశివస్యాగ్రేవ్యవస్థితః ॥ 193

భైరవ ఉవాచ:

సాహసం దుష్కరం ఘోరమద్భుతం చకృతంత్వయా ।
త్వద్భక్త్యాహం చతుష్టోస్మి స్వచ్ఛంద ప్రతిచారకః ॥ 19

సాధు సాధు మహాప్రాజ్ఞ సమః శక్రస్య సాధకః ।
స్వర్గే తిష్ఠ చిరం కాలం యావచ్చంద్రార్క తారకం ॥ 195
రుద్రకన్యా విష్ణుకన్యా బ్రహ్మకన్యాస్తథైవ చ ।
భుక్త్వా చ విపులాన్ భోగాన్ కల్పాంతే ముక్తిభాజనః ॥ 196

ఇతి నాగార్జున హృదయాస్త్రఫట్ ॥

మహారస ఉక్తమృత ఖేచరబంధం సమాప్తం.

## ఇతి కక్షపుటతంత్రం

187. టీ :- పిదప క్షేత్రపాలకుడు, కుబేరుడు, శివుడు, విష్ణువు, బ్రహ్మ, మార్కండేయుడు, బకముని అష్టదిక్పాలకులు వీరి తాదాత్మ్యమునుబొంది అనగా ధ్యానించి (188) చందనము, అగరు ధూపము మొదలగువానితో పూజించి గురువును ఇష్ట దేవతను నమస్క రించి పైన సిద్ధపరుప బడిన రసమును భక్షించవలెను. (189) అట్టి వాడు ఆవుపాలు పితికిన తకాలము వరకూ మూర్ఛనంది పిదప మేల్కొంచి లేచును; సందియము లేదు. పిదప వానికడకు ఈశ్వరుడు, బ్రహ్మ (190) గణపతి సిద్ధులు, ఇతరులగు ప్రమధ గణాధిపతులు మొదలగువారు, విద్యాధరులు మొదలగువారు వచ్చెదరు. (191) ఈ రససిద్ధిగలవాడు వీరందరితో కలసి విమానమందు గూర్చుని సమస్త ప్రపంచమును జూడగలడు. ఈ రససిద్ధుడు, హారములు, కంకణము, భుజకీర్తులు, కుండలములు, కిరీటము మొదలగు ఆభర ణములు గలవాడగును. (192) శంఖధ్వనులు, బాకాధ్వనులు, గూడుకొనినవాడై. (194) ఆకాశమందు గతికలవాడై మహేశ్వర సాన్నిధ్యమునకు శీఘ్రముగా పోగలడు. అచట శివుని యెదుట దోస్సిలి జేసి, నిలువబడును. (194) పిమ్మట వానిని చూచి శివుడు చెప్పుచున్నాడు. ఓ సిద్ధుడా! నీవు సాహసమైనట్టి, దుష్కర

మైనట్టి, భయంకరమైనట్టి, అద్భుతమైనట్టి పనిని చేసితివి. నీ భక్తికి నేను సంతసించితిని. నీవు స్వేచ్ఛా విహారము కలవాడవు కమ్ము. (195) మంచిది ! మంచిది నీవు గొప్ప బుద్ధిమంతుడవు. ఇంద్రునితో తుల్యమగు బలముగలవాడవు, ఇట్టి నీవు ఆచంద్రార్కము స్వర్గమందుండుము. (196) నీవచట రుద్రకన్యలను, విష్ణు కన్యలను, బ్రహ్మకన్యలను అనుభవించి సమస్త భోగములను అనుభవించి తుదకు కల్పాంతమందు ముక్తిని బొందుము. (197) ఇట్లు నాగార్జుని హృదయము మొదలు అస్త్ర మంత్రమగు ఫట్కారమునకున్న 6 అంగములు వ్యక్తపరుపబడినది. (అనగా మంత్ర శాస్త్రమునకు, రసశాస్త్రమునకుగల సంబంధము నిరూపింప బడినదని తాత్పర్యము.) మహా రసమును (పారదమును) గూర్చి చెప్పబడిన మృతరస ఖేచర బంధము ముగిసెను.

ఇట్లు వైద్యవల్లభ రాజ్ఞీ (రాణి) వెంకటాచలపతి ప్రసాద మహాగ్నిచిత్ యజ్వ కృతమగు "శశి ప్రభ" యనెడి కక్షపుట తంత్ర టీక ముగిసెను.

# రసశాస్త్ర పరిభాష

శ్లో॥ రసేపిశ్యేవిపాకేచ సుధావత్ బిందుసూతకం ।
తేన జన్మజరా వ్యాధిం హరతే సూతకం భువి ॥ 1

ఖోటం పాటం జలూకాచభస్మచైవ చతుర్థకం ।
పంచమంమూర్తి బద్ధంచ షష్ఠశ్చ మూర్ఛితోమతః ॥ 2

బంధస్తు షడ్విధోజ్ఞేయః సప్తమో మృతసూతకః ।
ఆర్ద్రిత్వం చఘనత్వంచ చాపల్యం గురుతేజసః ॥ 3

యస్త్యేతాని నవిద్యంతే తం విద్యాన్మృత సూతకం ।
నానావర్ణంభవేత్సూతం విహాయ ఘనచాపలం ॥ 4

లక్షణం దృశ్యతేయస్య మూర్ఛితం తం వదంతిహి ।
గురుత్వం మసృణత్వంచతేజో భాస్కర సన్నిభం ॥ 5

శిఖిమధ్యే ధృవంతిష్ఠేత్ బద్ధ సూతక లక్షణం ।
కృష్ణం శ్వేతం తథాపీతం నీలం భస్మక సన్నిభం ॥ 6

చపలత్వం యదానష్టం భస్మసూతస్య లక్షణం ।
వర్ధతే సూతకం యచ్చజలూకాబద్ధ లక్షణం ॥ 7

నానావర్ణం తథా స్వచ్ఛంధృత తేజోజలూకవత్ ।
శ్వేతం పీతం గురుత్వంచ మృదుసిక్థక సన్నిభం ॥ 8

అగ్నిమధ్యే యథాతిష్ఠేత్ పట్ట బద్ధస్య లక్షణం ।
కుక్కుటాండనిభం సూతం లవణాభం యదాభవేత్ ॥ 9

ఆవర్తితం పునస్తద్వత్ ఖోటబద్ధ రసాకృతిః ।
ఛేదే స్నిగ్ధం మృదుచైవ శిఖినా ద్రావితో ద్రవేత్ ॥ 10

అక్షయం కఠినం శ్వేతం ఖోటబద్ధస్యలక్షణం ।
ఖోటాదయస్త్రయే పంచవిహాయు జలుకాకృతిం ॥ 11

హాటాగ్నౌ ధామిలాస్సంతి నతిష్ఠేదేక మూర్ఛితః ।
తరుణాదిత్య సంకాశో నానావర్ణో విచక్షణః ॥ 12

వేధేషు లోహదేహేషు రంజితస్యతు లక్షణం ।
శోధనం సూతకస్యాదౌ గ్రాసమానంతతః పరం ॥ 13

జారణం అభ్రకస్యాపి సర్వసత్వస్య తత్పరం ।
గర్భబాహ్యాద్రుతీ పశ్చాత్ సువర్ణస్య తతః పరం ॥ 14

దివ్యౌషధి పుటం పశ్చాత్ రత్నబంధమతః పరం ।
రంజనంచ తతః ప్రోక్తం సారణేచాను సారణా ॥ 15

తతోపిక్రామణం దేయం సూతకస్య విచక్షణః ।
ఇమంక్రమంతుయోవేత్తి తస్య సిద్ధిర్న సంశయః ॥ 16

వేధక్రమం విజానాతిదేహే లోహేరసాయనే ।
తస్య జన్మజరావ్యాధిః నశ్యంతె నాత్రసంశయః ॥ 17

దేహేతు పంచరత్నాని నాగం వంగం తథాయసె ।
క్రామణం రసరాజస్య ఔషధాత్సర్వ మాయసె ॥ 18

ఔషధైః క్రమతెసూతః యోగయుక్తక్రమేణహి ॥ 18½

1. టీక :- బిందుసూతకము అనగా బద్ధరసము రస, వీర్య, విపాకములలో అమృతమువలె నుండును. అందుచే అట్టిరసము జన్మ, ముసలితనము, రోగము అనువాటిని హరించును. (2) మరియు ఖోట, పట, జలూకా, భస్మ, మూర్తి, మూర్ఛిత, అనునవిబంధములు ఆరు విధములు. యేడవది మారణము. ఆర్ద్రీభావము, బక్కతనము, కదలిక, బరువు కాంతి (3) అనునవి యే రసమునకుండవో అది మృతసూతమని యెరుంగవలెను. బక్కతనమును కదలికను విడచి నానా రంగులు గలదిగా యెపుడుండునో (4) అట్టిలక్షణములుగల రసము మూర్ఛితమని తెలియవలెను. బరువు, నిగారింపు, సూర్యునివంటికాంతి (5) నిప్పులలో నిలచియుండుట ఈ లక్షణములుగల రసము బద్దరసమని యెరుంగవలెను నలుపు, తెలుపు, పసుపు, నీలవర్ణము గలిగి

బూడిదవలె యుండుట (6) కదలిక పోపుట ఇట్టిరసము భస్మసూత మనబడును. యేరసము జలగవలె (రబ్బరుపలె) సాగునో అట్టిది జలూకాబద్ధ రసమనబడును. (7) మరియు నానావర్ణములు గలిగి మెరయుచు నిర్మలముగా యుండునదికూడ జలూకాబద్ధ రసమన బడును. తెలుపు, పసుపు వర్ణములుగల్గి బరువు, అన్నపుమెతుకువలె మార్దవము (8) అగ్నియందు నిలబడియుండుట యీ లక్షణములు గలరసము పట్టబద్ధరసమనబడును. కోడిగ్రుడ్డువలెను, ఉప్పుగడ్డవలెను, యెపుడుండునో (9) అట్టిదానిని నిప్పులోకరిగించినను యథా ప్రకార ముగా యున్నచో దానికి ఖోటబద్ధరసమందురు. బ్రద్దలుకొట్టిన నిగ నిగ లాడుచుండుట, మార్దవముగలిగి యుండుట, నిప్పులో కరుగుట (10) కరిగిననూ తూకము తగ్గకుండుట, కఠినముగా నుండుట, తెల్లగ నుండుట, ఇవిఖోటబద్ధరసలక్షణములు ఖోటాదులుఐదింటిలో జలూకా బంధమును విడచి (11) మిగిలినవి గాఢాగ్నిలో యూదబడి నిలవ జాలవు. దానికికారణము మూర్ఛన సంస్కారము మాత్రముండు టయే (అభ్రజారణాదులు లేకుండటయని భావము) మరియు ఉద యించు సూర్యునిభంగి నానావర్ణములుగల్గి తేజోవంతమై (12) దేహ ములయందు, లోహములయందు వేధలుచేయుటకు యుక్తముగాజేయ బడినరసము రంజిత రసమనబడును. మరియు రసమునకు ప్రథమంలో శుద్ధిచేయుటయు, పిమ్మట అభ్రభల్ గ్రా సమానమిచ్చుటయు, (13) ఆ పిమ్మట అభ్రకజారణము, పిదప అన్నిసత్యములను జీర్ణింపజేయుట పిదప రసమందు సవర్ణమును ద్రుతిచేయుటలో గర్భద్రుతి, బాహ్య ద్రుతి, అనుభేదములను గమనించుట. (14) పిదప దివ్యౌషధులతో పుటమిడుట, పిదప రత్నాదులతో బంధము చేయుట, పిదపరంజన సంస్కారముచేయుట, పిదప సారణ, అనుసారణ, అనెడి సంస్కారము

లనుజేయుట, (15) పిమ్మట క్రామణ సంస్కారము చేయుట, అనెడి ఈ క్రమమును యెవడెరుగునో వానికి రససిద్ధికలుగును. సందియము లేదు. (16) యెవడు దేహమందు, లోహమందు, రసాయన విధాన మందు, వేధక్రమమును యెరుగునో అట్టివానికి పుట్టుక, ముసలిత నము, రోగములు, అనునవి నశించును. సందియములేదు. (17) దేహమందుపయోగించు రసమునందు పంచరత్నములను జేర్చ వచ్చును. నాగవంగములను లోహవేధకు మాత్ర ముపయోగించ వలెను. ఔషధములలో రసమునకు క్రామణమనునది. ప్రథమంలో లోహమందు జేయవలెను. (18) పిదప ఔషధయోగములతో గూడి దేహమందు లోహమందు క్రమించురీతిగా క్రమించును. (18½) ఇట్లు యీ పరిభాష అసంపూర్తిగాను ఫలబద్ధమైనంతవరకు ఆంధ్రీకరింప బడినది.

ఇట్లు,

'వైద్యవల్లభ' రాజ్ఞి (రాణీ) వెంకటాచలపతి
ప్రసాదమహాగ్నిచిత్ యజ్వాకృతమగు శాస్త్ర
పరిభాషా టీక.

# రసేంద్ర చూడామణియందలి
# చతుష్షష్టి దివ్యౌషధులు

శ్లో॥ మంథానభైరవ మహాగమ సంప్రదిష్టా దివ్యౌషధీర్వదతి సంప్రతి సోమదేవః ।
వార్ధక్య దోషహరణాయ రసాయనాఖ్యా సూతేంద్ర బంధవధ జారణ
కర్మణిష్టాః ॥ 1

1. టీక :- సోమదేవుడను మహారాజు మంథాన భైరవ తంత్రములో చెప్పబడినట్టిన్నీ, పాదరసముయొక్క - బంధన - మారణ- జారణ - సంస్కారములయందుపయుక్తములైనట్టిన్నీ, ముసలితన మనెడి రోగమును హరించుటకొరకుపయుక్తములగుటచే రసాయనములనెడి పేరొందిన దివ్యౌషధులను చెప్పుచున్నాడు.''

శ్లో॥ జీర్ణాభ్రః ఛిన్నపక్షంచ జీర్ణగంధం, బుభుక్షితం ।
బధ్నంత్యోషధయస్సూతం వాతం (హంతి) చాతిప్రభావతః ॥ 2

2. టీక :- అభ్రక జీర్ణమై, పక్షచ్ఛిన్నమైనట్టిన్నీ, గంధక జీర్ణమై, ఆకలి గొన్నట్టిన్నీ పాదరసమును దివ్యౌషధులు బంధించును. హంతి యనెడి పాఠమునందు మారణమును గూడ జేయునని భావము. వాతం అనెడి పాఠమునందు శరీర గత వాతమును బాధించి శరీరమును యోగాభ్యాసమునకు తగునట్లు చేయునని భావము.

శ్లో॥ రసౌషధ్యోమహౌషధ్యః సిద్ధౌషధ్యస్తథా పరాః ।
దివ్యౌషధ్య ఇతిప్రోక్తా భైరవేణ చతుర్విధాః ॥ 3

3. టీక :- ఓషధులనునవి రసౌషధి, మహౌషధి, సిద్ధౌషధి, దివ్యౌషధి - అనెడి నాల్గు భేదములు కలవిగా నుండునని భైరవుడు (ఈశ్వరుడు) చెప్పుచున్నాడు.

శ్లో॥ దివ్యౌషధ్యోనిగద్యంతేతాసు యాగుణవత్తరాః ।
హితోపదేశ నిర్దిష్టప్రకారై రాహరేచ్ఛతాః ॥ 4

4. టీక :- పై చెప్పిన నాల్గు జాతుల నౌషధులలో మిక్కిలి గుణవంతములగు దివ్యౌషధులను చెప్పుచున్నాను. వాటిని శాస్త్రము నందు చెప్పిన ప్రకారముగా తీసుకొనవలెను.

శ్లో॥ వృక్షవల్లీ లతాగుల్మ తృణకంద విటపకాః । (వందాక కానిచ)
రసబంధక రౌషధ్యః షడ్విధాః పరికీర్తితాః ॥ 5

5. టీక :- చెట్లు, పెద్ద తీగలు - చిన్న తీగలు - పొదలు - గడ్డిజాతులు - దుంపలు. అని రసబంధ నౌషధులు 6 విధములుగా నున్నవి. దుంపలు అను చోట వందాతక అని పాఠాంతరము కలదు. వందాతక = బదనిక.

## 1. సోమవల్లి

శ్లో॥ పంచాంగయుక్పంచదశచ్ఛదాఢ్యా సర్పాకృతి శ్శోణిత పర్వదేశా ।
సాసోమవల్లీ రసబంధకర్మ కరోతి ఏకా (ప్రసాధనీసా) దివసోపనీతా ॥ 6

6. టీక :- ఇది ఆకు-పువ్వు - కాయ - పట్ట - దుంప యనెడి అయిదు అంగములు కలదిన్నీ, 15 ఆకులు కలదిన్నీ, పామువంటి ఆకారము గలదిన్నీ, కణుపులయందు ఎరుపురంగు కలదిన్నీ అగు లతా విశేషము - ఇది పాదరసమును బంధించును. పాఠాంతరమునకు కూడ నిదేయర్థము. దీనిని పగటి కాలమున త్రవ్వి తీయవలయును.

## 2. సోమవృక్షము

శ్లో॥ కరోతిసోమవృక్షోపి రసబంధవధాదికం ।
పూర్ణిమాదివసానీత స్తయోర్వల్లీ గుణాధికా ॥ 7

## 3. సోమకలా

కృష్ణేపక్షే ప్రగతి (ప్రదళిత) దళం ప్రత్యహంచైకమేకం ।
శుక్లేప్యేకం ప్రభవతిపునః లంబమానాలతాస్యా ॥
తస్యాః కందః కలయతితరాం పూర్ణిమాయాం గృహీతో ।
బద్ధ్వాం సూతం కనకసహితం దేహలోహం విధత్తే ॥ 8
ఇయం సోమకలా(లతా)నామవల్లీ పరమదుర్లభా ।
అనయాబద్ధ సూతేంద్రో లక్షవేధీ ప్రజాయతే ॥ 9

టీక :- ఇదికూడ దివ్యౌషధియే. ఇదిగూడ రసబంధము. రస పూరణము మొదలగు క్రియలను చేయును. దీనిని పూర్ణిమ నాటి పగటికాలమున త్రవ్వి తీయవలయును. వృక్షము - లతయనెడి యీ రెండు జాతులలో లతగుణవత్తరమైనది. యీలత కృష్ణ పక్షమున యొక్కొక్క తిథికి యొక్కొక్క యాకును రాల్చుచుండును. శుక్లపక్షమున యట్లే యొక్కొక్క యాకును వేయుచుండును. వ్రేలాడు తీగవలె నుండును. దీనికి దుంప యుండును. ఆ దుంపను పూర్ణిమనాడు తీసినచో నయ్యది బంగారుతో కూడిన పాదరసమును బంధించి దేహవేధను, లోహవేధను గూడ జేయగలదు. ఇది తీగ ప్రాకును. మిక్కిలి దుర్లభమైనది. దీనితో బద్ధమైన రసము లక్ష వేధియగును.

## 4. స్థలపద్మిని

శ్లో॥ యాపద్మినీ రూపధరా స్థలస్థా పుష్పేణ వర్ణేన, రసాయనాచ ।
బధ్నాతిసూతం వరబీజయుక్తం నిర్దిశ్యతేసా స్థలపద్మినీతి ॥ 10

10. టీక :- ఇది తామర లతవంటి యాకృతి కలదై దాని పువ్వులవంటి పువ్వులు, దాని రంగువంటి రంగుగలదై బీజముతో కూడిన రసమును బంధించును. రసాయనమైనది. అనగా ముదిమిని పోగొట్టును.

## 5. గోనసాకారము

శ్లో॥ గోనసాకార వల్లీస్యాత్ చిత్రమండల మండితా ।
జరామృత్యుశమనీ రసబంధ వధక్షమా ॥ 11

11. టీక :- ఇది గోనసయనెడి సర్పము. (రెండు తలలపాము) వంటి యాకారము కలదియై విచిత్రమగు పొడ మచ్చలతో కూడిన ఆకులు కలదిగా నుండును. ముదిమి - రోగము. మృత్యువు వీనిని హరించును. రసమును బంధించి భస్మను చేయును.

## 6. ఉచ్ఛ్రటి

శ్లో॥ ఉచ్ఛ్రటాసాఽశుకత్రోటి పుటాకార దళాన్వితా ।
రసాయనీ రసం శీఘ్రం బధ్నాత్యేవ సబీజకం ॥ 12

12. టీక :- ఇది చిలుక ముక్కువలె దొప్పలుగా నున్న ఆకులు కలది. ఇది రసాయనమైనది. బీజ జారితమగు పాదరసమును శీఘ్రముగా బంధించును.

## 7. ఈశ్వరి

శ్లో॥ ఈశ్వరీత్యుచ్యతే కాచిదీశ్వరీ తుల్యరూపిణీ ।
భూరిక్షీర పరిస్రావా సబీజ రసబంధనీ ॥ 13

13. టీక :- ఈ దివ్యౌషధి ఈశ్వర లతవలెనే యుండును. ఈశ్వరి లత గాడిదగడప కాయలువంటి కాయలు, దాని పువ్వులు వంటి పువ్వులు గలదిగానుండి సర్పవైద్యమునకు వాడబడెడి లతా విశేషము - ఈ దివ్యౌషధిని తుంచినచో మిక్కిలి పాలు స్రవించును. ఇయ్యది బీజ జారిత రసమును బంధించును.

## 8. భూతకేశి

శ్లో॥ బింబ (నింబ) పత్రసదృక్ పత్రా భూతకేశీతి కథ్యతే ।
నిబధ్యతే తయాసూతః సూతేసాభినవం వయః ॥ 14

14. టీక :- ఇది దొండాకులవంటి ఆకులుకలది. (వేపాకుల వంటి యాకులు కలది) ఇది రసమును బంధించును. మనుజుడు దీనిని సేవించినచో వయస్సును నిలుపును.

## 9. కృష్ణలత

శ్లో॥ భిన్నకజ్జలసంకాశా లతాకృష్ణలతేత్యసౌ ।
నిర్బీజమపి బధ్నాతిరసం సర్వవిషాపహా ॥ 15

15. టీక :- ఇది బ్రద్దలు కొట్టబడిన నల్ల చుర్మారాయివలె నల్లగానుండును. ఇది బీజజారణ సంస్కారములేని రసమునుగూడ బంధించును. మరియు సర్వ విషములను హరించును.

## 10. లశునవల్లి

శ్లో॥ బాహ్న్యా (తామ్రా) లశునవల్లీచ తద్దళైస్సదృశచ్ఛదా ।
క్షరత్ క్షీరాసు కందాచ రసంబధ్నాతి వేగతః ॥ 16

టీక :- ఈ దివ్యౌషధి ( ఎర్రని రంగుకలది ) వెల్లుల్లి యాకుల వంటి యాకులు కలదిగా నుండును. మిక్కిలి పాలుండును - దీనికి మంచి దుంపలుండును - రసమును శీఘ్రముగా బంధించును.

## 11. సురతి - (అంశుమతి)

శ్లో॥ చణచ్ఛదాకార దళాదళాగ్ర గళజ్జలాసా సురతీతి (సాంశుమతీతి)దిష్టా ।
రసాయనీ సైవరుదంతికాఖ్యా బధ్నాతి సూతం ఖలు జారితాభ్రం ॥ 17

టీక :- ఇది శనగ ఆకులవంటి ఆకులుగలదై ఆకుల చివరనుండి జలమును స్రవించుచుండును. దీనికే రుదంతియనిపేరు - ఇది ముదిమిని పోగొట్టును - అభ్రక జీర్ణమైన రసమును బంధించును.

## 12. వారాహి

శ్లో॥ ముసలీ కంద వత్కందా తద్దళాకార వద్దళా ।
సక్షీరాలోమశా ప్రోక్తా వారాహీ రసబంధనీ ॥ 18

టీక ;- ఇది నేల తాడిగడ్డవంటి దుంపయు, ఆకులున్ను కలిగి పాలు కలిగి యుండును-దీని దుంపయందు వెంద్రుకలవంటి వ్రేళ్లుండును. ఇది రసమును బంధించును.

## 13. సప్తపత్రి

శ్లో॥ సప్తాగ్ర దళ సంపూర్ణా సప్తపత్రీత్య సౌస్మృతా ।
రసాయనీ జరాఘ్నీచ బధ్యతే పారదస్తయా ॥ 18

టీక :- ఇది యేడంచులుగలయాకులతో నిండిన తీగగా నుండును ముదిమిని పోగొట్టును, రసాయనమైనది, దీనితో రసము బద్ధమగును.

## 14. నాగిని

శ్లో॥ నాగినీ త్వ్యదిఙంవల్లి నాగభోగ సమాంగికా (ఋగ్మ) ।
సర్పాదిక విషఘ్నంచ సాస్పృత్స రసబంధనీ ॥ 20

టీక :- ఈ యోషధి పాము శరీరమువంటి యాకృతి గలదై తీగ ప్రాకును. (పామువంటి ఆకారముగల మొలకలుగలదిగా నుండును) సర్ప విషము మొదలగు విషములను హరించును - ఇది శుద్ధ రసమును బంధించును.

## 15. సర్పిణి

శ్లో॥ సర్పిణీ లతికాచాన్యా సర్పవద్వక్ర వల్లికా ।
సక్షీరాస్నిగ్ధ పత్రాచ బాల పారద బంధనీ ॥ 21

టీక :- ఇది పామువంటి ఆకృతికల తీగగానుండును. దీనికి పాలుండును - నిగనిగలాడెడి యాకులుండును - ఇది సమాభ్రజారిత రసమును బంధించును.

## 16. ఛత్రిణి

శ్లో॥ ఛత్రవద్దండ పత్రాయా నాతినీచానచోన్నతా ।
సక్షీరా ఛత్రిణీ నామ రసబంధకరీమతా ॥ 22

టీక :- ఇది గొడుగువంటి యాకృతిగల ఆకులు దండములు గలదై మిక్కిలి పొట్టి మిక్కిలి పొడుగు లేకుండును - కందచెట్టువలె నుండును - దీనికి పాలుండును - ఇది రసమును బంధించును.

## 17. గోశృంగి

శ్లో॥ పర్వతేఽశ్మసు సంభూతా గోకందాకృతి కందయుక్ ।
క్షతాముంచతి సాక్షీరం గోశృంగీ రసబంధనీ ॥ 23

టీక :- ఇది పర్వతముల యందు రాళ్లమధ్యను బుట్టెడి యోషధి - ఇది ఆవు కంఠమువంటి ఆకారముకల దుంప కలిగి యుండును - దానిని నరకినచో పాలు స్రవించును - ఇది రసమును బంధించును.

## 18. జ్యోతిర్లత

శ్లో॥ జ్యోతిర్లతేతి విఖ్యాతా ప్రోక్తా వృషకంద తృణాత్మికా । 24
రాత్రౌ జ్వలతి సా ప్రోక్తా లతా పారద బంధినీ ॥

జ్యోతిర్లత యనెడి తృణౌషధి కలదు. ఈ జాతిలో చెట్టు - మంచకూడ కలదు. ఇది కొండపైని రాత్రులందు దీపమువలె ప్రకాశించుచుండును - రసమును బంధించును.

## 19. రక్తవల్లి

శ్లో॥ రక్తవల్లీ త్యపరాదివ్యా నిర్దిష్టా రసబంధినీ ॥

టీక :- ఈ యోషధి రసమును బంధించును - ఇచట దీని లక్షణములను వర్ణించెడి శ్లోక భాగము లుప్తమైనది.

## 20. పద్మవల్లి - (పత్రవల్లి)

శ్లో॥ యాపద్మ పత్రాకృతి పత్రవల్లీసా పద్మ(త్ర)వల్లీ త్యుదితాంరసజ్ఞైః ।
సక్షీరకందా సలిలోద్భవాచ శరానతిశ్మేద్రస బంధనీసా ॥ 25

టీక :- ఈ యోషధి తామరాకులవంటి యాకులు కలది. దీనికి పాలుగల దుంపలుండును. ఇది అంతర తామరవలె నీటిలో బుట్టును. భూమియందు దొరకదు. ఇది రసమును బంధించును.

## 21. కాకిని

శ్లో॥ స్థూలకంటక పత్రాఢ్యా ప్రోక్తాసా కాకినీలతా ।
రసబంధకరీ సైవ జరామృత్యు వినాశినీ ॥ 26

టీక :- ఇది పెద్ద ముండ్లతోకూడిన ఆకులు కలది. ఇది రసబంధనమును చేయును. జరామృత్యువులను హరించును.

## 22. చండాలిని

శ్లో॥ చండాలీతి వినిర్దిష్టా త్రిచయః పత్రధారిణీ ।
సక్షీరకందా పయాంసితా విబధ్యతే ॥ 27

టీక :- ఇది మూడు నాలుగు ఆకులు కలది. ముక్కోణ కంద పాలుగల దుంపలు కలది. దీనితో రసము బద్ధమగును.

## 23. తామ్రవల్లికా

శ్లో॥ తామ్రవర్ణలతా పత్రపుష్ప క్షీర సమన్వితా ।
సాతామ్రవల్లికా ప్రోక్తా రసలోహాది సాధనీ ॥ 28

టీక :- ఈ యోషధికి తీగె-ఆకులు-పువ్వులు-పాలు-కాండ ములన్నియు తామ్రవర్ణము(రాగిరంగు) గలవిగానుండును. ఇది రసము, లోహములు మొదలగు వానిని సాధించును.

## 24. పీతవల్లికా

శ్లో॥ పీతపత్ర లతాపుష్ప రసయుక్తాతి దుర్లభా ।
సా పీతవల్లికేత్యుక్తా రసబంధ విధాయినీ ॥ 29

టీక :- ఇది పసుపు పచ్చని ఆకులు, తీగె-పూలు - స్వరసము గూడగల యోషధి - ఇది రసమును బంధించును - ఇది దుర్లభమైన యోషధి - దీనిని పీతవల్లియనికూడ నందురు.

## 25. విజయ

శ్లో॥ పీతక్షీరాన్వితా పత్రఛదనా నాతి విస్తృతా । (దానాతివిలంబితా)
విఖ్యాతా విజయేత్యేషా రసబంధ విధాయినీ ॥ 30

టీక :- ఈ యోషధి పసుపుపచ్చని పాలుగలది - కంది ఆకుల వంటి యాకులు కలది. ఇది అతిగా విస్తరించదు. (పాఠాంతరములో గూడనిదే యర్థము) ఇది రసబంధమును చేయును.

## 26. మహౌషధి

శ్లో॥ త్రికోణ కందసంయుక్తా క్షీరకచ్ఛదనచ్ఛదా ।
మహౌషధిశ్చ సాప్రోక్తా రసబంధే పరం హితా ॥ 31

టీక :- ఇది ముక్కోణాకారముగల దుంపకలది-చిత్రమూలపు ఆకులవంటి యాకులుకలిగియుండును. రసబంధముచేయుటలో శ్రేష్ఠము.

## 27. దేవదాళి

శ్లో॥ శిఖికంఠాచ పత్రాఢ్యా చందనా (చంద్రమా) మోదమేదురా ।
దేవదాళీతి నిర్దిష్టా రసం బధ్నాతి సాక్షణాత్ ॥ 32

టీక :- దేవదాళియను నోషధి నెమలి కంఠపు రంగులవంటి రంగుగల యాకులుకలిగి మంచిగంధపు వాసనగలది- కర్పూరపువాసనకలది - ఇది క్షణమాత్రములో రసమును బంధించును - దీనికి అమరీలతయని నామాంతరము కలదు.

## 28. నవనీతకగంధిని

శ్లో॥ నవనీతక గంధాతి తిక్తామృంక్షణ (గోరసః) గంధినీ ।
సక్షీరా రక్తపుష్పాచ రసేంద్రో బధ్యతే తయా ॥ 33

టీక :- ఇది మృంక్షణ అనగా పాలమీగడ లేక మజ్జిగవాసనవంటి వాసనకలది - చేదుగానుండును. పాలుగలది. యెర్రనిపువ్వులుండును. దీనితో రసము బద్ధమగును. దీనిని నవనీతాయనియు అందురు.

## 29. రక్తాంగ

శ్లో॥ సక్షారా రక్తపుష్పాచ బదరీదళవర్ధళా ।
రక్తాంగీతిప్రతిఖ్యాతా (రక్తాగరుడవల్లీతి) శీఘ్రంబధ్నాతి పారదం ॥ 34

టీక :- ఈ యోషధి క్షారరుచిగలది. అనగా సున్నపు రుచిగలది. యెర్రని పువ్వులు రేగు ఆకులవంటి యాకులు, ఉండును - దీనికి గరుడవల్లి యని నామాంతరము కలదు. ఇది పాదరసమును తొందరగా బంధించును.

## 30. లంబినీ

శ్లో॥ లంబినీత్యుదితావల్లీ తప్పురః కుసుమాంచితా ।
తిక్తా రక్తపయోత్యుక్తా వత్సలా రసబంధినీ ॥ 35

టీక :- ఈయోషధి తూర్పుగా పూవులు పూయును. చేదురుచి కలది-దీనికాయలు-పాలుకూడ నెర్రగానుండును. రసమునుబంధించును

## 31. భూతుంబినీ [భూతుంబికా]

శ్లో॥ యాతుంబినీ పత్ర సమాన పత్రా భూతుంబిని (కా) నీతివిసర్పిణీసా ।
నింబూ సమానైశ్చఫలైస్సమేతా స్సామయహృన్ద రసబంధినీచ ॥ 36

టీక :- భూతుంబినీ, లేక భూతుంబికా యనెడి యోషధి ఆనుగ ఆకువంటి యాకులుకలది - ఇది విశేషముగా ప్రాకెడిస్వభావము కలదికాదు. ఇది నిమ్మకాయలవలెచిన్న కాయలుగలది. ఇది సమస్త రోగములను హరించును - రసమును బంధించును.

## 32. గంధర్వీ [గాంధర్వీ]

శ్లో॥ కరంజ పత్రవత్పత్రా సక్షీరా నాతి విస్తృతా ।
గం (గాం) ధర్వేత్యుదితా సాహి తయా బంధం రసో వ్రజేత్ 37

టీక :- గాంధర్వి యనెడి యోషధి ఆముద పాకులవంటి యాకులు కలది - పాలుండును - ఇది మిక్కిలిగా విస్తరించదు - రసమును బంధించును.

## 33. వ్యాఘ్రపాది

శ్లో॥ వ్యాఘ్రాంఘ్రి సమపత్రాయా రక్త పుష్పాచ యస్మినే ।
వ్యాఘ్రపాదీతి నిర్దిష్టా రసం బధ్నాతి నిశ్చితం ॥ 38

టీక :- వ్యాఘ్రపాది యనెడి యోషధి పెద్దపులి యడుగు వంటి యాకారముకల ఆకులు కలది - యెర్రని పువ్వులు, పాలు, ఉండును. ఇది రసమును బంధించును.

## 34. మార్కండీ

శ్లో॥ ప్రవృద్ధ సదృక్ పత్రా కృష్ణాంగా (మార్కండీ) నాతి విస్తృతా ।
మహౌషధీత్యే సా ప్రోక్తా రసంబధ్నాతిహంతి చ ॥ 39

టీక :- మార్కండీ యనునది యోడాకులు పోన్న ఆకులు వంటి యాకులు కలది. ఇది మిక్కుటముగా పెరుగదు - దీనికి మహౌషధి యనియు, కృష్ణాంగ యనియు నామాంతరములు కలవు. ఇది రసమును బంధించి చంపును.

## 35. గోమారీ

శ్లో॥ గోమారీ నామికావల్లీ వేణుపత్ర సమచ్ఛదా।
తస్యామూలం సమాసాద్య సద్యస్సూతో నిబధ్యతే ॥ 40

టీక :- గోమారి అను నోషధి తీగగా నుండును. వెదురాకుల వంటి ఆకులు కలది. దీని వేధురసముతో రసము వెంటనే బద్ధమగును.

## 36. త్రిశూలీ

శ్లో॥ త్రిశూలాకార పత్రాయా శమ్యాక ఫలవత్ఫలా।
త్రిశూలీ (లినీ) తి సమాఖ్యాతా విఖ్యాతా రసబంధనే ॥ 41

టీక :- త్రిశూలి యను నోషధి త్రిశూలమువంటి యాకారము కల ఆకులు కలది. రేలకాయలవంటి కాయలు కలిగియుండును. రసమును బంధించును. త్రిశూలినీ అనిగూడ దీనికి పేరు కలదు.

## 37. కరసీవల్లికా

శ్లో॥ కరసీపత్ర వత్పత్రాఫలా సాక్షీరకం దయుక్।
కరసీవల్లి కేత్యుక్తా గిరిజా రస బంధినీ ॥ 42

టీక :- కరసీవల్లి యను నోషధి ముయ్యాకు పోన్న ఆకుల వంటి ఆకులున్నూ, ఫలములున్నూ కలది. పాలు గల దుంపలుండును తీగె ప్రాకును. కొండలయందు బుట్టును. ఇది రసమును బంధించును.

## 38. త్రిదండి

శ్లో॥ సుపుష్పా తిలతోపేతా రక్తావ్యస్తు ఫలాన్వితా। (రక్తవ్యక్తఫలాన్వితా)
రసబంధ విధౌప్రోక్తా త్రిదడిడీతి కృతాభిదా। 43

టీక :- ఇది అందమైన పువ్వులు కలది. విశేషముగా తీగ యుండును. యెఱ్ఱని రంగుగలది - దీని కాయలు విడివిడిగా నుండును - (యెఱ్ఱని కాయలు విడివిడిగా నుండును. అనగా గుత్తులుగా నుండవని భావము) రసబంధనమును చేయును.

## 39. భృంగవల్లీ

శ్లో॥ భృంగవద్వర్ణ పత్రాఢ్యా క్షీరిణీ పీత పుష్పికా ।
భృంగవల్లీతి సా ప్రోక్తా ప్రయుక్తా రసబంధనే ॥ 44

టీక :- ఇది గుంటగలగరవంటిరంగు ఆకులు కలది - పాలుండును - పసుపు పచ్చనిపూలు పూయును - రసమును బంధించును. దీనికి క్షీర వల్లియనికూడ పేరుకలదు.

## 40. చమరిక

శ్లో॥ చమరాకార పత్రాఢ్యా క్షీరయుక్కంద ధారిణీ ।
లతా చమరికా నామ సా చ బధ్నాతి పారదం ॥ 45

టీక :- ఇది తీగెబ్రాకును. చామరములవంటి ఆకృతిగల యాకులుండును. పాలతో కూడిన దుంపగలది. రసమును బంధించును.

## 41. కరవీరలత

శ్లో॥ హయమార సమాకారచ్ఛదపూర్ణా (పుష్పా) న్వితా లతా ।
కరవల్లీ (కరవీర) లతేత్యుక్తా నిరుక్తా సూత బంధనే ॥ 46

టీక :- దీనిని కరవల్లీయనికూడ బిలచెదరు. గన్నేరు ఆకుల వంటి ఆకులు కలిగియుండును. (గన్నేరు ఆకులు, పూలు వీనితో తుల్యమగు పువ్వులు ఆకులు గల్గియుండును,) తీగెబ్రాకును రసమును బంధించుటలో శ్రేష్ఠమైనది.

## 42. వజ్రవల్లీ

శ్లో॥ కోరంట పత్రచ్ఛదనోపమాన ప్రసూన పత్రా చ దుగ్ధకందా ।
సా వజ్రవల్లీ కటుతిక్త సారా వజ్రాంక పత్రా రసబంధినీ చ ॥ 47

టీక :- దీనిని వజ్రాంగీ యని కూడ పిలతురు. దీని యాకు గోరింటాకువలె దట్టముగా నుండును - పుష్పములుకూడ గోరింట పువ్వుల వలె యుండును. దీనికి పాలుగల దుంప లుండును - దీని సారము కారముగా - చేదుగా నుండును. ఆకులపై వజ్ర చిహ్నాలుండును. అనగా వాయు విడంగముల వంటి మచ్చ లుండును. రసమును బంధించును.

## 43. చీరవల్లీ

శ్లో॥ రక్తక్షీరవతీ బిల్వదళోపమ దళాన్వితా ।
చీరవల్లీతి సాసూతబంధినీ రోగనాశనీ ॥ 48

48. టీ :- ఇది యెర్రని పాలు గలది. మారేడు ఆకులవంటి ఆకులు కలది - ఇది రసమును బంధించును - రోగములను హరించును.

## 44. రోహిణి

శ్లో॥ శణ పుష్పదళాకార దళపుష్పాచ దుగ్ధయుక్ ।
సారోహిణీతి నిర్దిష్టా రసరాజస్య బంధినీ ॥ 49

49. టీ :- జనప పువ్వులు, ఆకులవంటి పువ్వులు ఆకులు కలిగియుండును. పాలుండును - రసమును బంధించును.

## 45. బిల్వినీ

శ్లో॥ జ్యోతిష్మతీ దళాకార పూర్ణపూర్ణాపయస్వినీ ।
రసబంధ విధౌప్రోక్తా బిల్వినీతిని-గద్యతే ॥ 50

50. టీ :- ఇది నెక్కుడు తీగెయొక్క ఆకులవంటి ఆకులు గలది - పాలుండును - రసమును బంధించును.

## 46. ఘాతవేరోచనీ

శ్లో॥ గోరోచన వత్తాఘాత వేరోచనీ రసబంధనీ ।
(గోరోచనప్రభా శుక్లదళైః వల్లీ సమన్వితా)
శ్రీశైల శిఖరోద్భూత మార్కండీ సదృశౌషధీ ॥ 51

51. టీ :- ఇది గోరోచనము కలది - అనగా గోరోచనము వంటి కాంతి గలది - (గోరోచనమువంటి కాంతి కలది - తెల్లని యాకులుండును. తీగె ప్రాకును.) శ్రీశైల శిఖరములందు పుట్టును మార్కండి యనెడి ఓషధి (34 నెం. పెద్ద దూలగొండి)తో తుల్యమగునది - రసమును బంధించును.

## 47. కరీరీ

శ్లో॥ రక్తం క్షీరం క్షతాన్ముంచేత్ కరీరీ రసబంధినీ । 52

52. టీ :- దీనిని తుంపిన యెడల రక్తమువంటి యెఱ్ఱని పాలు వచ్చును. రసమును బంధించును.

## 48. అక్షరా, అపర్ణా

శ్లో॥ త్రపుసీ పత్రవత్ పత్రాత్రి-వర్షాత్ ఫలదాయినీ ।
అడరేతి (అజరేతి) సమాఖ్యాతా రసస్వాతినీ బంధనే ॥ 53

శ్లో॥ సోమవల్లీ-వనిష్పత్రా కజ్జలాభ రసాన్వితా ।
అపర్ణా సాథవేద్వింధ్యే నాత్ర్యుచ్చా రసబంధినీ ॥ 54

ఆద్యేవర్షే భవేదమ్లా భవేత్తిక్తా ద్వితీయకే ।
తృతీయేఽబ్దేచమధురైః ఫలైర్యుక్తా ప్రజాయతే ॥ 55

53, 54, 55. టీ :-దీనికి అజరా అని నామాంతరము కలదు. కూతురు బుడమ ఆకులవంటి ఆకులు కలది. ఇది మూడేండ్లకు తియ్యని

ఫలములు కలదగును – ఇది రసమును బాగుగా బంధించును. దీని లోనే ఆకులు లేనిది యొక జాతికలదు–దానిని అపర్ణాయని యందురు. ఇది సోమవల్లివలె ఆకులు లేనిదిగా నుండును. కాటుకవంటి వన్నెని రసమును కలది – ఇది వింధ్య పర్వతమున బుట్టును – మిక్కిలి పెద్దదిగా నుండదు – రసమును బంధించును – యీ రెండు జాతుల యోషధులున్ను మొదటి సంవత్సరమున పుల్లగా నుండును – రెండవ సంవత్సరమున చేదుగా నుండును – మూడవ సంవత్సరమున తియ్యని పండ్లు గల వగును.

## 49. కుటజవల్లీ

శ్లో॥ పిత్తజ్వరహార సద్యః సర్వర్తు (సువృత) ఫలసంయుతా ।
లతాకుటజవల్లీతి తత్ఫలా తద్దళాన్వితా ॥ 56

శ్లో॥ మధురా రుధిర గ్రంధిః సూతరాజ నిబంధినీ । 57

56, 57. టీ :– దీనికి కుటజా అని నామాంతరము కలదు–ఇది పిత్తజ్వరమును తృష్ణను హరించును – అన్ని ఋతువులలోను ఫలములు కలదిగానుండును – (గుండ్రని ఫలములు కలదిగా నుండును)

తీగె బ్రాకును – దీని ఆకులు, కాయలు, కొండెశ ఆకులు, కాయలతో తుల్యముగా నుండును – తియ్యని రసముగలది – యెర్రని కణుపులు కలది – రసమును బంధించును.

## 50. మహాలకంద

శ్లో॥ మహాలకందేతి విఖ్యాతా మహాలవత్ఫల పత్రికా ।
లతా క్షీరాన్వితా సూతబంధనం కురుతే ధ్రువం ॥ 58

58. టీ :– ఇది ముల్లంగివంటి ఆకులు కాయలు కలది – లక్క రంగుగల పాలుండును – ఇది రసమును తప్పక బంధించును.

## 51. పారిజాతాబ్జికా

శ్లో॥ పారిజాతాబ్జికావల్లీ శతపుష్పదళచ్ఛదా ।
కృష్ణజీరఫలా ప్రోక్తా బ్రాహ్మణీ (బ్రహ్మణా) రసబంధినీ ॥ 59

59. టీ:- దీనికి అంబుజవల్లీ అని బ్రాహ్మణీ అని నామాంతరములు కలవు - సదాప ఆకులవంటి ఆకులు నల్ల జీలకర్రవంటి ఫలము కలది. రసమును బంధించును.

## 52. మునివల్లీ

శ్లో॥ అగస్తి పత్రవత్పత్రా తద్రూపారుణ పుష్పికా ।
ఘృతగంధా రసఘ్నీ సా మునివల్లీతి కథ్యతే ॥ 60

60. టీ:- ఇది అవిశె చెట్టును బోలియుండును - దాని ఆకులవంటి ఆకులు కలది - యెఱ్ఱని పువ్వులుండును - నేతి వాసనకలది - రసమును మారణము చేయును.

## 53. నింబుకీలతా

శ్లో॥ దళైః పుష్పైః ఫలైర్వల్లీ నింబువృక్షస్య సన్నిభా ।
తన్మూలైర్బధ్యతే సూతః సా ప్రోక్తా నింబుకీలతా ॥ 61

61. టీ:- దీని ఆకులు - పువ్వులు - కాయలు కూడ నిమ్మచెట్టునుబోలి యుండును - తీగె ప్రాకును - దీని వేళ్ళతో రసమును బంధించును.

## 54. తిలకందా

శ్లో॥ తిలకందేతి విఖ్యాతా తిలవత్పల పత్రిణీ ।
లతాక్షీరవతీ సూతం నిబధ్నాద్యాతపే ఖరే ॥ 62

62. టీ :- ఇది నువ్వుచెట్టును బోలిన కాయలు, ఆకులు కలది. తీగె ప్రాకును - పాలుండును - దీనితో తీవ్రమైన యెండలో రసమును మర్దించినచో రసము కట్టును.

## 55. అ త సీ వ ల్లి కా

శ్లో॥ అతస్యా ఇవపుష్పాణి ఫలానిచ దళానిచ ।
అతసీవల్లికాసాహి పారదస్యాతి బంధినీ ॥ 63

63. టీ :- దీనికి అతసీలతా అని నామాంతరము కలదు - దీని పువ్వులు - కాయలు - ఆకులుకూడ నల్ల అవిసినిబోలి యుండును- ఇది రసమును బంధించును.

## 56. బో ధి ల తా

శ్లో॥ ఉక్తాబోధిలతా బోధిపత్రయుక్ దుగ్ధసంయుతా ।
బధ్నాతి రసరాజంసా దానవేంద్ర మివాచ్యుతః ॥ 64

64. టీ :- దీనికి బోధివల్లీయని నామాంతరము కలదు - రావియాకులవంటి యాకులు కలది - పాలుండును - వామనుడు బలిని బంధించినట్లు ఇది రసమును బంధించును.

## 57. మ ద్య గం ధా

శ్లో॥ మద్య(సత్వ)గంధేతి విఖ్యాతా నిర్వాతే (నిష్పత్రా) ఫలపుష్పయుక్ ।
తస్యాః కందోరసం శీఘ్రం బంధమానయతి ధృవం ॥ 65

65. టీ :- సత్వగంధా అని దీనికి నామాంతరము-ఇది గాలి లేని ప్రదేశములో మద్యమువంటి వాసన కలదిగా నుండును. అందు వలన దీని కీ పేరు వచ్చినది - (ఆకులు లేని తీగె) కాయలు, పువ్వులు కలది - దీని దుంప రసమును శీఘ్రముగా బంధించును - నిశ్చయము.

## 58. కూర్మలత

శ్లో॥ కూర్మాకారదళలతా కూర్మగంధా కందసమన్వితా ।
మల్లికా పత్రవత్పత్ర ప్రసూనా రసబంధినీ ॥ 66

66. టీ:- దీనికి కూర్మవల్లి యని నామాంతరము. దీని దుంప తాబేలు యాకృతి కలదు - పాలుండును - మల్లితీగబోలిన ఆకులు, పువ్వులు కలది. రసమును బంధించును.

## 59. మాధవీ

శ్లో॥ మాధవీ మూలవన్మూలా నాగవల్లీ దళాన్వితా ।
మాధవీ త్యుదితావల్లీ తస్యాస్త్రైర్బధ్యతే రసః ॥ 67

67. టీ :- ఇది బండి గురివెందవంటి మొదలు గలది - తీగ ప్రాకును. తమలపాకులవంటి యాకులుండును - దీని వ్రేళ్ళతో రసము బద్ధమగును.

## 60. విశాలా

శ్లో॥ శ్వేతపత్రాతుయావల్లీ శ్వేతపుష్పఫలాన్వితా ।
విశాలేతి వినిర్దిష్టా సాపిపారద బంధినీ ॥ 68

68. టీ :- దీని ఆకులు, పువ్వులు, కాయలుకూడ తెల్లగా నుండును - తీగ ప్రాకును - రసమును బంధించును.

## 61. మహానాగి

శ్లో॥ నాగకుండల వత్కందా తత్ఫణా సదృశచ్ఛదా ।
మహానాగీత్యసౌవల్లీ వినిబధ్నాతి పారదం ॥ 69

69. టీ :- దీనికి కుండలీ యని నామాంతరము కలదు. ఇది పాముబుట్టవంటి దుంపకలది - పాముపడగవంటి యాకులుండును - రసమును బంధించును.

## 62. మండూకలతికా

శ్లో॥ మండూకాకార పత్కాంగా మండూకదళపద్ధకా ।
మండూకలతికేత్యేషా తస్యాశ్శైర్బధ్యతే రసః ॥ 70

70. టీ:- దీనికి మండూకీ యని నామాంతరము కలదు - దీని దుంప కప్పవంటి యాకృతి కలది - సరస్వతి యాకువంటి ఆకులు కలది - దీని వేళ్ళతో రసము బద్ధమగును.

## 63. ఉదుంబరలతా

శ్లో॥ ఉదుంబర ఫలాకార ఫలా తద్దళ పద్దళా ।
సోదుంబరలతేత్యుక్తా సూతరాజస్యబంధినీ ॥ 71

71. టీ:- దీనికి ఘృతగంధా అని పేరు కలదు - ఇది మేడి చెట్టును బోలిన కాయలు, ఆకులు గల తీగె - రసమును బంధించును.

## 64. చిత్రవల్లీ

శ్లో॥ యాదుగ్ధ గంధావట పత్రపత్రీ వినీతవర్ణోరుఫలాతి
(విచిత్రవర్ణోరు ఫలాను) దీర్ఘా ।
సాచిత్ర (బిల్వ) వల్లీత్యుదితా రసేంద్రో నిబధ్యతే
తత్ఫలమధ్య సంస్థః ॥ 72

72. టీ:- దీనికి బిల్వవల్లీ, క్షీరగంధికా అని నామాంతరములు కలవు - ఇది పాలవంటి వాసన కలది - మఱ్ఱియాకులను బోలిన యాకులుండును - నానా రంగులైన పెద్ద కాయలుండును - (విచిత్ర వర్ణములుకల పెద్ద కాయలు కలది - దీని తీగె మిక్కిలి

పాడవుగా నుండును - దీని కాయలమధ్య నుంచబడిన రసము బద్ధ మగును.

శ్లో॥ చతుష్షష్టిరితి ప్రోక్తా దివ్యౌషధ్యో మహాబలాః ।
అభిర్బద్ధ రసోన్నృణాం దేహలోహార్థ సాధకః ॥ 72

73. టీ:- ఇట్లు 64 దివ్యౌషధులు చెప్పబడినవి - వీనితో ద్ధమగు రసము మనుజులకు దేహసిద్ధిని, లోహసిద్ధినిగూడ నిచ్చును.

ఇట్లు షష్ఠాధ్యాయము ముగిసెను.

# కక్షపుటతంత్ర శుద్ధ పత్రిక.

| పే. పం. | తప్పు | ఒప్పు. |
|---|---|---|
| 1 - 9 | లావై | లాలై |
| 1 - 12 | పక్వ | సర్వ |
| 1 - 14 | వేపం | లేపం |
| 2 - 8 | వాసా | వాపా |
| 3 - 17 | లున్న | లున్న, |
| | | పత్పదవాచ్యము |
| 4 - 1 | నర | పర |
| 4 - 15 | సగ్వ | సప్ప |
| 5 - 17 | వేషా | లేపా |
| 5 - 21 | వేప | లేప |
| 6 - 19 | తారాగ్ర | తారారాగ్ర |
| 7 - 8 | కెథ | వేథ |
| 8 - 13 | మవైః | మలైః |
| ,, ,, | పారా | వారా |
| 11 - 1 | మెల | మైల |
| 14 - 7 | తేత్ | లత్ |
| 15 - 7 | సర్వా,షి | సర్వాక్షి |
| 15 - 12 | పవైః | పలైః |
| 16 - 23 | గ | క |
| 17 - 2 | లకవ | లకధాత్రీవ |
| 18 - 7 | జీర్లె | జీర్ణ |
| 19 - 7 | నిధ్దం | విధ్గం |
| 21 - 3 | షోషు | ఘోషు |
| 21 - 4 | డి, | డి. |
| 22 - 22 | తావ్రి | తాప్రి |
| 25 - 22 | ధూంః | భోంః |
| 28 - 21 | కర్ణ | కర్ణే |
| 30 - 6 | రోమనబ | రోబ |
| 30 - 22 | నూతకె | నూతకే |
| 31 - 2 | వేథ | వేద |
| 31 - 14 | సంబం | సబం |
| 31 - 22 | తోసం | తో పుటములు |
| | | పెట్టిసం |
| 32 - 14 | 200% | 2000 |
| 33 - 27 | మెన | మెనం |
| 34 - 5 | ఇవ | ఇవక |
| 34 - 27 | గను-స్త్రీలను | గను-దివ్యదృష్టి |
| | | కలవాడుగను - |
| | | మన్మథునివంటి |
| | | సౌందర్యము |
| | | కలవాడుగను - |
| | | స్త్రీలకు |
| 35 - 16 | ధనీచవ | ధీనిచ |
| 37 - 3 | నివై | నిలై |
| 37 - 6 | ర్వార్వి | వైర్వి |
| 37 - 8 | గుణాస | గుణాయస |
| 37 - 13 | హారీ | హారి |
| 37 - 14 | యాంగ | యాషే |
| 37 - 21 | అరోగ్మ | అరోగ్య |
| 38 - 16 | ఖంథ | ఖంఢం |

| పే. పం. | తప్పు | ఒప్పు |
| --- | --- | --- |
| 38 - 17 | వ్యాధికః | వ్యాధిః |
| 38 - 20 | అంశం | అంశ |
| 38 - 22 | రణాం | రణా |
| 39 - 3 | ధ్రోల్యా | ధ్రౌల్యా |
| 39 - 5 | కృత | కృతం |
| 39 - 10 | కుర్వత | కుర్వీత |
| 39 - 13 | త్మానాసం | త్మనం |
| 39 - 18 | వర్ణంచ | వర్ణం |
| 39 - 19 | జీనం | జీవం |
| 39 - 23 | సంర్వం | సర్వం |
| 39 - 27 | విప్వా | విహ్వా |
| 39 - 32 | దోస్మ | దోన్మ |
| 39 - 33 | న్మరా | న్మధా |
| 40 - 1 | తస్మిన్న | తస్మిన్నె |
| ,, ,, | షారె | షోరె |
| 40 - 2 | వివీ | విలీ |
| 40 - 13 | మందానంద | మంథాన |
| 40 - 15 | సార | సౌర |
| 40 - 16 | ముల్లా | ముల్లో |
| 40 - 22 | ఆట్ట | అట్టి |
| 41 - 13 | వరుస | వీర |
| 41 - 19 | వెూవి | మోమి |
| 41 - 24 | కలకల | కలల |
| 43 - 6 | యధా | యదా |
| 44 - 3 | రక్త | రక్తం |
| 44 - 15 | యాత్న | యత్న |
| 47 - 21 | బాకాధ్వసులు-గూడు | బాకాధ్వనులు- అప్సరసుల గానములు - పుష్పమాలలు - పతాకములు - చిరిఘంటల ధ్వనులు - గూడు |
| 48 - 8 | మునకున్న | మువరకున్న |
| 49 - 8 | యస్త్యై | యస్యై |
| ,, ,, | స్మృ | స్మృత |
| 49 - 18 | యధా | యదా |
| 49 - 21 | గ్నం | గ్ధం |
| 49 - 23 | హోయు | హోయా |
| 50 - 6 | రణె | రణౌ |
| 50 - 18 | బక్ర | చిక్ర |
| 50 - 20 | బక్ర | చిక్ర |
| 51 - 19 | భ్రల్ | భ్రక |
| 51 - 21 | సవ | సువ |
| 52 - | గుశాస్త్ర | గురసశాస్త్ర |
| 53 - 3 | సంత్రతి | సంప్రతి |
| 54 - 14 | అంద | అంగ |
| 54 - 21 | గతి | గళతి |
| 54 - 22 | స్వా | స్వాత్ |
| 54 - 25 | బద్ధి | బద్ధ |
| 55 - 3 | ముస | మున |
| 55 - 20 | స్వాత్ | స్యాత్ |

| పే. పం. | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 57 - 14 | సకీ | సతీ |
| 58 - 3 | స్ప్ఛ | స్వచ్ఛ |
| 58 - 21 | కంధా | కంతా |
| 59 - 3 | జ్యృతి | జ్వలతి |
| 59 - 23 | చండావి | చండాలీ |
| 61 - 4 | కంతాచ | కంతాభ |
| 61 - 11 | గంధా | గంధీ |
| 61 - 11 | రసర | రస |
| 62 - 4 | నీతి | నాతి |
| 62 - 5 | తార్వా | తాసర్వా |
| 62 - 12 | థర్వీ | ధర్వీ |
| 62 - 23 | త్త | సత్త |
| 63 - 9 | వేధు | వేరు |
| 63 - 12 | వినీ | లినీ |
| 63 - 17 | పత్రా | పత్ర |
| 63 - 23 | వ్యస్తు | వ్యస్త |
| 63 - 24 | దడిడీ | దండీ |
| 63 - 24 | ధిగా | ధిధా |
| 64 - 17 | లగా | లతా |
| 64 - 23 | వరు | వరుస |
| 65 - 19 | ప్రాణప్రాణ్ణా | ప్ణప్రాణ |
| 66 - 4 | డీప | డీ(పర్ప_డీ)ప |
| 66 - 7 | చుట్టు | బుట్టు |
| 66 - 11 | శకికి | కకికి |
| 66 - 16 | స్వాతి | స్వాతి |
| 66 - 17 | లాఛ | లాఫ |
| 67 - 10 | హర | హరా |
| 67 - 10 | వృత | వృత్త |
| 69 - 6 | స్వతి | స్వని |
| 69 - 19 | స్వత్వ | సత్వ |
| 70 - 22 | బుట్టి | చుట్టి |
| 71 - 20 | రంగుల్లైన | రంగులుగల |
| 72 - 4 | అభి | ఆభి |
| 72 - 4 | స్నానాం | స్వాణాం |